విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా


PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :25 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 19 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- ఈ వానలనీటి సంరక్షణ చర్యలతో గండం గట్టెక్కేద్దామా!
- ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు
- రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం
- ఇప్పటి నుంచే అప్రమత్త మవ్వకుంటే ఇబ్బందులే
- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సూచనలు

## తాడిపత్రి- అనంతపూర్ మధ్య

# ఎయిర్ స్ట్రిప్

- రూ.30515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- తద్వారా కొత్తగా 29,677 ఉద్యోగాలు
- పేద--మధ్య తరగతికి పారిశ్రామికాభివృద్ధి ఫలాలు
- పారిశ్రామిక ప్రాంతాల వద్ద తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం
- 18వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి

బెంగుళూరు-పుట్టపర్తి డిఫెన్సు కారిడార్ గా మారుతుంది. ఏరోస్పేస్ కారిడార్ గా ఈ ప్రాంతాన్ని మార్చాలి. అదేవిధంగా తాడిపత్రి- అనంతపూర్ మధ్య ఓ ఎయిర్ స్ట్రిప్ వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 18వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కంపెనీల ఏర్పాటుకు అనుమతులిచ్చారు. మొత్తంగా 50 కంపెనీలకు సంబంధించి వివరాలు 2లో..




## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

- నీట్ రీఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థులకు ఎన్టీయే సూచన
- జూన్ 21న నీట్ యూజీ రీ-ఎగ్జామ్ యథాతథం
- వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండాలంటూ విద్యార్థులకు ఎన్టీఏ సూచన
- పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశామని వెల్లడి



## కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు

- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రమంత్రి
- రేషన్ కార్డులపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన
- భారీగా రేషన్ కార్డులను తొలగించినట్లు వెల్లడి
- త్వరలోనే కొత్తకార్డులు జారీ చేయనున్నట్లు స్పష్టీకరణ

# ఆదాయానికి గనులు ఊపిరి



- ప్రజల అభ్యున్నతికే ఖనిజ సంపద
- గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రూ.19,137 కోట్ల ఆదాయ నష్టం
- గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసి, పరిశ్రములు, ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గనుల రంగంలో సమగ్ర సంస్కరణలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, గనులు -- భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వివరాలు 2లో..

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు

- భారీగా తగ్గనున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు!
- పెట్రో, డీజిల్ వంటి ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్
- ప్రస్తుతం దీని ఉత్పత్తి ఖర్చు చాలా ఎక్కువ
- సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసి తర్వాత నీటిలోకి పంపి హైడ్రోజన్‌ను వేరు చేస్తున్న వైనం
- కొత్త పరిశోధనలో విద్యుత్ అవసరం లేకుండా హైడ్రోజన్ ఉత్పత్తి
- ప్యానెళ్ల ద్వారా నేరుగా నీటి నుంచి హైడ్రోజన్



## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు



- ఇంధన ధరలపై కేంద్ర మంత్రి వివరణ
- ముడి చమురు ధరలు తగ్గిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించలేమన్న సురేశ్ గోపి
- చౌకైన చమురు భారత్‌కు చేరేందుకు సమయం పడుతుందని వ్యాఖ్య



## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకూ విద్యాకానుక కిట్లు

- మంత్రి లోకేశ్ కీలక నిర్ణయం
- లక్షకు పైగా విద్యార్థినులకు తక్షణమే 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలి
- కేంద్రం ప్రవేశపెట్టిన 'పీఎంశ్రీ' నిధుల వినియోగంలో ఏపీ అగ్రస్థానంలో ఉంది
- విద్యాశాఖపై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

అమరావతి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 430 కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న లక్షకు పైగా విద్యార్థినుల కోసం తక్షణమే 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎంశ్రీ' నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే 2 లక్షల మందికి పైగా విద్యార్థులకు కూడా వివరాలు 2లో..

## అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు

# అత్యధిక ప్రాధాన్యం

- అన్ని కార్యక్రమాలు వారి చేతుల మీదుగానే కొనసాగిస్తాం
- గిరిజనులకు, ఆ ప్రాంతాల వారికి మేలు చేసింది మనమే
- రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీకి చెందిన నేతల సమావేశంలో మాజీ సీఎం జగన్



తాడేపల్లి

అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రతి కార్యక్రమం వారి చేతులమీదుగానే జరిపిస్తామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. వచ్చే రెండేళ్లు పార్టీకి ఎంతో కీలక సమయం అన్న ఆయన, ఈ రెండేళ్లు ప్రతి కార్యకర్త పార్టీని భుజాన వేసుకోవాలని, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలపై పోరాడాలని కోరారు. నిత్యం ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరి బాధ్యత తనది అని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్య నాయకులతో భేటీ అవుతున్న వైయస్ జగన్, ఆ దిశలో రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు, వివరాలు 2లో..



## నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు 'డిజిటల్ రిజిస్ట్రీ' ఏర్పాటు

- కేంద్రం, బీసీఐలకు సుప్రీం నోటీసులు
- ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ ఐడీ ఇవ్వాలని విజ్ఞప్తి
- కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, యూజీసీకి నోటీసులు
- సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అవసరమన్న పిటిషన్

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

- కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు!
- ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాల పెరుగుదల
- 2024లో 13.5 శాతం పెరిగిన యాక్సిడెంట్లు.. కేంద్ర నివేదిక వెల్లడి
- ప్రమాదాలకు అతివేగమే ప్రధాన కారణమని గుర్తింపు
- మరణాల వృద్ధిరేటులోనూ దక్షిణ భారతంలో తెలంగాణ టాప్
- చిన్న ప్రమాదాల నమోదుతోనే సంఖ్య పెరిగిందంటున్న అధికారులుఖ



# అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరించిన ఆయన, ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సమావేశంలో వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే.. నియోజకవర్గాల వారీగా పార్టీ వారిని కలిస్తే బాగుంటుందన్న ఆలోచనతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి నాకన్నా మీకే బాగా తెలుసు. చూస్తుండగానే రెండేళ్లు గడిచాయి. ఈ రెండేళ్లలో జరిగిన పాలన ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకు ముందు జగన్‌ను చూశాం. ఆయన 5 ఏళ్ల పాలన చూశాం. ఇప్పుడు చంద్రబాబు రెండేళ్ల పాలన మధ్య తేడా ఏమిటనేది ఈరోజు ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా ఉంది. మన 5 ఏళ్ల పాలనలో గర్వంగా చెప్పగలుగుతాను. గతంలో ఎప్పుడూ చూడని, ఎప్పుడూ జరగని విధంగా పాలన అందించాం. దీన్ని నేను గర్వంగా చెప్పగలను.



**మనం రాక ముందు.. మనం వచ్చిన తర్వాత:**

మనం రాక ముందు వరకు మ్యానిఫెస్టో అంటే ఏ మాత్రం విలువ ఉండేది కాదు. ప్రజలకు ఎన్నెన్నో చేస్తామని ఎన్నికల్లో మాట చెప్పి, ఆ తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. అదే మనం వచ్చాక, తొలిసారిగా మ్యానిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి, 99 శాతం అమలు చేసిన పార్టీ ఒక్క మన వైయస్ఆర్‌సీపీ మాత్రమే. బడ్జెట్ సమావేశాలకు ముందే పథకాలు, తేదీలు ప్రకటించి, క్రమం తప్పకుండా అమలు చేసింది కేవలం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం మాత్రమే. గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరగని విధంగా పరిపాలనలో మార్పులు కూడా చేశాం. మనం రాకముందు స్కూళ్లు ఎలా ఉండేవి. ఆ తర్వాత మనం వచ్చిన తర్వాత ఎలా మారాయి అనేది నాకన్నా మీరు బాగా చెప్పగలుగు తారు. మనం రాక ముందు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ అమలు ఎలా ఉండేది. మనం వచ్చాక ఆరోగ్యశ్రీని ఎంత బాగా అమలు చేశాం. మీరే బాగా చెప్పగలరు. మనం రాకముందు వ్యవసాయం ఎలా ఉండేది? రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారు. మనం వచ్చిన తర్వాత రైతన్న ఎలా బాగు పడ్డాడు. వ్యవసాయంలో ఎలాంటి మార్పులు వచ్చాయి అన్నది మీరే బాగా చెప్పగలరు.

మనం రాక ముందు గ్రామాల్లో ఏ పథకం అందక, పరిపాలన అందక, దేనికైనా ఎవరెవరికో డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితి. అదే మన వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక, పాలన ఎలా మారింది? గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలు ఎలా అందాయి? మనం వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి. అన్నీ చూపించాం. సచివాలయాల వ్యవస్థ. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్. ఇంటి గడప వద్దే ప్రభుత్వ పథకాలు అందాయి. ఇన్నిన్ని గొప్ప మార్పులు తీసుకురాగలిగాం.

విద్య, వ్యవసాయం, వైద్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చాం. దిశ యాప్‌తో మహిళలకు రక్షణ కల్పించాం. వారికి తోడుగా నిలబడ్డాం. ప్రతి గ్రామంలో ఒక మహిళా కానిస్టేబుల్ సచివాలయంలో ఉంచాం.

గిరిజనులు. గిరిజన ప్రాంతాల్లో మార్పులు:

ఇంకా ఎప్పుడూ చూడని విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కూడా మన హయాంలోనే జరిగింది. ఎప్పుడూ చూడని విధంగా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చేశాం. 3,22,528 ఎకరాలు, ఆర్ఓఎఫ్ఆర్ డీకేటీ భూముల భూపట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఒక్క ఇదే రంపచోడవరంలోనే 20 వేల మందికి 80 వేల ఎకరాల భూముల ఆర్ఓఎఫ్ఆర్ డీకే పట్టాల పంపిణీ చేశాం.

ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుడితే, వాటిలో ఒక్క మన ప్రాంతంలోనే పాడేరు, పార్వతీపురంతో పాటు, ఏజెన్సీ ముఖ ద్వారమైన నర్సీపట్నంలో మూడు మెడికల్ కాలేజీలు కేవలం మన గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది. కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, సాలూరులో ట్రైబల్ యూనివర్సిటీ.. కేవలం మన గిరిజనులు బాగు పడాలి. వారు చదువుల్లో ముందుండాలన్న ఆరాటం కేవలం మన ప్రభుత్వంలోనే కనిపించింది. ఎప్పుడూ చూడని విధంగా ఐటీడీఏల పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు.. సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాలలో తలపెట్టి, వేగంగా పనులు చేశాం. ఇవన్నీ ఒక్క వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే అని గర్వంగా చెప్పగలను. ఒక తపన, తాపత్రయంతోనే ఇవన్నీ చేయడం జరిగింది. మనుషుల జీవితాలు బాగు పడాలి. వారి బతుకులు మారాలి. చనిపోయిన తర్వాత కూడా ప్రతి ఇంట్లో నా ఫోటో ఉండాలన్న తపనతో పని చేశాం అని వెల్లడించారు.

# ఆదాయానికి గనులు ఊపిరి

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థాగత అవినీతి, అక్రమ మైనింగ్, ఇసుక దోపిడీ, కొందరి చేతుల్లో ఖనిజ సంపద కేంద్రీకరణ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న గనుల రంగాన్ని పునరుద్ధరించి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు పారదర్శకతను నెలకొల్పామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సహజ వనరులు కొద్దిమంది స్వార్థ ప్రయోజనాలకు కాకుండా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలన్న దఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత రెండేళ్లలో గనులు - భూగర్భ శాఖ పరంగా అమలు పర్చిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.



**గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రూ.19,137 కోట్ల ఆదాయ నష్టం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన శ్వేతపత్రం ద్వారా గనుల రంగంలో జరిగిన భారీ అక్రమాలను బహిర్గతం చేశామని మంత్రి తెలిపారు. 2019--2024 మధ్య కాలంలో గనుల లీజుల నిర్వహణలో లోపాలు, ఖనిజాల అక్రమ తవ్వకాలు, ఇసుక విధానంలో అవకతవకలు, వేలం విధానంలో పారదర్శకత లోపం, ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బతీసే నిర్ణయాలు వంటి కారణాలతో రాష్ట్ర ఖజానాకు మొత్తం రూ.19,137 కోట్లు నష్టం వాటిల్లినట్లు శ్వేతపత్రం ద్వారా వెల్లడించామన్నారు. కొన్ని అంశాల్లో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీలు, సీజ్‌నియరేజ్ ఫీజులు, ప్రీమియంలను కావాలనే తగ్గించడం వల్ల వేల కోట్ల రూపాయల ప్రజా ధనం నష్టపోయిందని పేర్కొన్నారు.

**మినరల్ పాలసీ..**

గనుల రంగ పునరుజ్జీవనానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని మంత్రి తెలిపారు. ఈ పాలసీ కింద వార్షిక డెడ్ రెంట్‌ను 10 రెట్ల నుంచి 5 రెట్లకు తగ్గించడంతో పాటు, కొత్త మైనింగ్ లీజుల కాలపరిమితిని 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు, లీజుల పునరుద్ధరణ కాలాన్ని 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. గతంలో అమలులో ఉన్న వేలం విధానానికి బదులుగా పారదర్శకమైన దరఖాస్తు ఆధారిత విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు పారిశ్రామిక ఖనిజాల అభివద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా గత రెండేళ్లలో 1,700కు పైగా దరఖాస్తులు అందగా, 172 కొత్త మైనింగ్ లీజులు మంజూరయ్యాయన్నారు. లీజుల మంజూరు ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.172 కోట్ల ఆదాయం సమకూరగా, గత ప్రభుత్వ కాలంతో పోల్చితే గనుల రంగంలో 262 శాతం వద్ధి నమోదైందని మంత్రి వెల్లడించారు. ఈ విధాన మార్పులు గనుల రంగంపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచి, రాష్ట్ర ఖనిజ వనరుల సమర్థ వినియోగానికి బాటలు వేసాయని ఆయన పేర్కొన్నారు.

**ఉచిత ఇసుక విధానం - ప్రజలకు భారీ ఉపశమనం..**

గత ప్రభుత్వ హయాంలో ఇసుక సరఫరాను కొద్దిమంది ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెట్టడంతో భారీ దోపిడీకి తావు కలిగిందని మంత్రి విమర్శించారు. ఆ సమయంలో టన్ను ఇసుక ధరను రూ.475 నుంచి రూ.625 వరకు నిర్ణయించడమే కాకుండా, అదనపు అక్రమ వసూళ్ల ద్వారా ప్రజలపై భారీ భారం మోపారని తెలిపారు. ఈ విధానం కారణంగా సుమారు రూ.6,940 కోట్లకు పైగా అక్రమ లాభాలు ఆర్జించబడినట్లు ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,91,85,793 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేయగా, రాష్ట్రవ్యాప్తంగా 412 ఇసుక రీచ్‌లు/డిస్పాచ్ కేంద్రాలు మరియు 238 స్టాక్ యార్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అదనంగా వర్షాకాల అవసరాలను దష్టిలో ఉంచుకుని 64 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. సమావేశంలో రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, గనులు, భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సారి వర్షాలు కూడా తక్కువేనని తెలుస్తోంది. ఈనెల 9 తేదీన నగరాన్ని కుదిపిన వర్షం తర్వాత ఆ స్థాయిలో పడలేదు. వాతావరణంలో పెనుమార్పులు వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ రానున్న రోజుల్లో నగరంలో నీటి కటకటకు సంకేతాలు. ఇప్పటి నుంచే అప్రమత్తమవ్వకుంటే ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే కురిసిన ప్రతి వాననీటి చుక్కనూ ఒడిసిపట్టాలి. ఇప్పటికే వేసిన ఇంజక్షన్ బోర్లు, తవ్విన ఇంకుడు గుంతలను పునరుద్ధరించి సిద్ధం చేసుకోవాలి.

**పూడిక నిండిపోవడంతోనే**

ఇటీవల కురిసిన వర్షాలకు గచ్చిబౌలి ప్రాంతంలోని మీనాక్షి టవర్స్ ప్రాంతం నీటమునిగింది. హైడ్రా ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ బాక్స్ డ్రెన్‌లు పూడికతో నిండిపోవడం కారణంగా ఆ పరిస్థితి తలెత్తిందని నిర్ధారించింది. వీటిలోని వరద వెళ్లేలోన ఉన్న 4 బోర్ల ద్వారా నీరు ఇంకేది. కానీ ఆ మార్గాల్లో చెత్త అడ్డురావడంతో రోడ్లు మునిగే పరిస్తితి తలెత్తింది. అందువల్ల మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పూడిక తీత చేపట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉంటుంది.



**ఇవన్నీ పునరుద్ధరిస్తే ఎంతో మేలు**

హెచ్ఎంఆర్ఎల్ 2018లో మెట్రో రైల్ కారిడార్ వెంట ఇంజక్షన్ బోర్లతో కూడిన వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు 100 చేపట్టింది. వీటితో పాటు భూగర్భజలాలను పెంపొందించేందుకు 200కుపైగా భారీ ఇంకుడు గుంతలనూ తవ్వించింది. ఒక్కో ట్యాంకు, ఇంజక్షన్ బోరుకు అప్పట్లో రూ.50 వేలును ఖర్చు చేసింది. ఖైరతాబాద్, ఎర్రమంజిల్, కూకట్‌పల్లి, మియాపూర్, జేఎన్‌టీయూ, రాయదుర్గం రూట్‌లలో వీటిని తవ్వించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైతం 50కిపైగా ఇంజక్షన్ బోర్లను వేయించింది. ఏర్పాటు చేయడమైతే చేశారు కానీ వీటి నిర్వాహణ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. చాలాచోట్ల అవి కనుమరుగయ్యాయి. వీటిని పునరుద్ధరించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి ముంపు తప్పే అవకాశముంది. ఈ ఎల్?నినో సమయంలో ఎంతగానో ఉపయోగపడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నగరంలో ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలు, కాలనీ సంఘాలు వేల సంఖ్యలో తవ్వించాయి. వాటన్నింటిలో పూడిక తీయించినట్లయితే నీరు భూమిలోకి ఇంకుతుంది. తద్వారా భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. పాత ఇంజక్షన్ బోరు ఉన్న ట్యాంకుల పైకప్పు మీదుగా నీరు వెళ్లే విధంగా శుభ్రం చేయాలి పైపుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతే తొలగించాలి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, పార్కుల్లో తీసిన ఇంకుడు గుంతలు పునరుద్ధరించడం వాటిలోకి వరదనీరు వచ్చే మార్గాలు శుభ్రం చేయించాలి నగరంలో రోడ్ల కింద తవ్విన బాక్స్? డ్రైన్లలోనూ పూడిక తీయించాలి ఇళ్ల ముందు వాననీరు ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి వాననీటి సంరక్షణపై ప్రజలకు

## తాడిపత్రి-- అనంతపూర్ మధ్య ఎయిర్ స్ట్రిప్

-మొదటిపేజీ తరువాయి

రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా మొత్తంగా 29,677 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. పారిశ్రామికాభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఏపీలో ఏర్పాటయ్యే పారిశ్రామిక ఎకో సిస్టంను రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమలు, కంపెనీలను ధనికులే స్థాపించగలరనే భావన పోయేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారిశ్రామికాభివద్ధి జరుగుతోంది. ఈ అభివద్ధి ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలి. పారిశ్రామికాభివద్ధిలో భాగంగా పేద, మధ్య తరగతి వారికి ఉద్యోగాలు కల్పించడమే కాదు... సామాన్యులు కూడా కంపెనీలు స్థాపించే అవకాశం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు స్టార్టప్ కంపెనీలకు పెద్ద ఎత్తున ప్రొత్సాహం అందించాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలి. ఆర్టీఐహెచ్ పరిధిలోని స్టార్టప్ కంపెనీలకు వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు వచ్చేలా చూడాలి. ఈ విధానాన్ని విస్తతంగా ప్రోత్సహించాలి. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం ఏర్పాటు చేసే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టాలి. ఇక వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్ తయారు చేసే దిశగా విద్యా శాఖ ఆలోచన చేయాలి. పరిశ్రమలు, ప్రాజెక్టుల్లో ఎలాంటి ట్రెండ్స్ వస్తున్నాయో గమనించి దానికి అనుగుణంగా కరిక్యులమ్ రూపొందించాలి. రోబోటిక్స్ లాంటి ఆధునిక టెక్నాలజీ కోర్సులు కూడా మన విద్యా సంస్థల్లో ఉండాలి. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నాన్ సీరియస్ ప్లేయర్స్ కు ఏపీలో చోటు లేదు. ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చాక... వెంటనే పనులు మొదలు పెట్టేలా చూడాలి. పనులు ప్రారంభించని సంస్థలతో టచ్ లో ఉంటూ ఫాలో అప్ చేయాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. "ఇథనాల్ తయారీ విషయంలో ముందడుగు వేయాలి. 40 శాతం ఇథనాల్ బ్లెండ్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. అమరావతి క్వాంటం వ్యాలీకి సంబంధించి ఓ ఎకోసిస్టమ్ రావాలి. టవర్లతో పాటు టెక్నాలజీ పార్క్ రావాలి. క్వాంటం అప్లికేషన్లతో పాటు క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా రావాలి. మరోవైపు ఆటోమొబైల్ పరిశ్రమలకు శ్రీసిటీ సహా అనంతపురం జిల్లా కూడా కీలకం. తిరుపతి, శ్రీసిటీలు రాయల్ ఎన్ ఫీల్డ్, ఇసుజు, హీరో లాంటి ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయి. అనంతపురంలో కియా కార్ల ఉత్పత్తి జరుగుతోంది. పుట్టపర్తిలో 5వ జనరేషన్ ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ కేంద్రం వేగంగా గ్రౌండ్ కావాలి. ఫైటర్ జెట్ తయారీ కేంద్రం పనుల విషయంలో నిరంతరం ఫాలో అప్ చేస్తూ ఉండాలి. కేంద్రానికీ ఎప్పటికప్పుడు నివేదికలివ్వాలి. ఏమైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కారం చూపాలి అని సీఎం చంద్రబాబు సూచించారు. జొన్నగిరి గోల్డ్ మైన్ 1000 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. జొన్నగిరి అత్యంత పురాతన చరిత్ర ఉంది. ఒకప్పుడు జొన్నగిరికి స్వర్ణగిరి అని పేరుంది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇవ్వాలి. విశాఖ నగరంలో ప్రస్తుత సదుపాయాలను మరింత మెరుగు పరుస్తూనే.. శాటిలైట్ టౌన్ షిప్ లు అభివద్ధి జరిగేలా చూడాలి. పరిశ్రమలతో పాటు.. హౌసింగ్ కూడా ఉండాలి. పారిశ్రామిక ప్రాంతాల వద్ద అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు జరిగేలా చూడాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని, టీజీ భరత్, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకూ విద్యాకానుక కిట్లు

-మొదటిపేజీ తరువాయి



విద్యా కానుక కిట్ల పంపిణీ చేపడుతున్నట్లు ప్రకటించారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులను మంత్రి లోకేశ్ అభినందించారు. కడప మోడల్ లో ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభించామని, మెగా పీటీఎం నాటికి పూర్తిస్థాయిలో కిట్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 430 కేజీబీవీల్లో విద్యనభ్యసిస్తున్న 1,06,360 మంది విద్యార్థినులకు 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. కేజీబీవీలతో పాటు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటుచేయాలని మంత్రి ఆదేశించారు.

**2,03,430 మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ**

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే 2,03,430 మంది విద్యార్థులకు కూడా కిట్ల పంపిణీ చేపట్టినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసరమైన నిబంధనలను తొలగించాలని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో నిర్ణయించిన ఫీజులను స్కూళ్ల వెలుపల బోర్డులపై ప్రదర్శించడంతోపాటు పబ్లిక్ డొమైన్?లో పొందుపర్చాలన్నారు. రాష్ట్రంలోని అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం డబ్బులు అందేలా పక్కా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ పథకం అమలు కోసం పిల్లల గార్డియన్ల వివరాలను కచ్చితంగా సేకరించాలని, ఒకవేళ ఎవరూ లేని పక్షంలో ఆ నిధులను నేరుగా జిల్లా కలెక్టర్‌కు పంపి, అక్కడ నుండి పిల్లలకు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేసి, వారి చదువు పూర్తయిన తర్వాత ఆ సొమ్మును స్వతంత్రంగా వినియోగించుకునేలా ఒక శాశ్వత విధానం ఆలోచన చెయ్యాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నిర్ణయం తీసుకోవడం వలన తల్లిదండ్రులు లేని పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా, వారి భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి అన్నారు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లో అకాడమీ పుస్తకాలు : తెలుగు అకాడమీ ముద్రించే టెక్స్ట్‌బుక్స్ ప్రజలందరికీ సులభంగా అందుబాటులోకి వచ్చేలా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈ-కామర్స్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా విక్రయించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసే సదుపాయాన్ని వీలైనంత త్వరగా కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు వారి హాజరు శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

చదువులో వెనుకబడిన కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి సీతారామరాజు, పోలవరం తదితర జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఆయా జిల్లాలలో ఉపాధ్యాయుల లభ్యతను సమీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పాఠశాల హాజరు 95 శాతానికి తగ్గకుండా పక్కా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ పరీక్షల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల్లో అధికశాతం మ్యాథ్స్, సైన్స్, తెలుగు సబ్జెక్టుల్లో విఫలమవుతున్న విషయాన్ని అధికారులు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో మాతృభాష తెలుగును విస్మరించొద్దు, ఈ విషయంలో ఉపాధ్యాయులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆయా సబ్జెక్టుల్లో బ్రిడ్జి కోర్సు మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందజేయాలి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఇప్పటినుంచే వారికి అదనపు తరగతులు నిర్వహించి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని మెరుగుపర్చడంపై టీచర్లు శ్రద్ధ వహించాలన్నార. సాధ్యమైనంత త్వరగా హైస్కూలు విద్యార్థులకు క్రోమ్ బుక్స్ తో కూడిన కంప్యూటర్ ల్యాబ్స్ అందజేతకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ యువతకు కేంద్రం నుంచి రూ.25 కోట్ల మంజూరు.

- డిడియు- జీకేవై కింద కేంద్ర వాటాగా రూ.25 కోట్లు విడుదల.
- గ్రామీణ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఊతం.
- గ్రామీణ జీవనోపాధుల బలోపేతానికి కేంద్ర సహకారం.
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపిన పెమ్మసాని.



**గుంటూరు, పెన్ సత్తా, జూన్ 18:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియు- జీకేవై) పథకం కింద కేంద్ర వాటాగా రూ.25 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ గ్రామీణ యువత సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేయడం సంతోషకరమని అన్నారు.

డిడియు- జీకేవై ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించే అవకాశాలు మరింత విస్తరించనున్నాయని చెప్పారు. ఈ నిధుల మంజూరుతో రాష్ట్రంలో గ్రామీణ జీవనోపాధులు బలోపేతం కావడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి సమగ్ర అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంలో, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం యువత సాధికారతకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, సుసంపన్న ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి దోహదపడుతోందని పేర్కొన్నారు.

# శాస్త్రీయ వ్యవసాయంతో రైతుల ఆదాయం పెంపే లక్ష్యం పెమ్మసాని





- ప్రతి గ్రామంలో శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులతో ప్రత్యేక వ్యవస్థ.
- వరి, ప్రత్తి, శనగ, మిర్చి పంటలలో దిగుబడులు పెంచేందుకు కార్యాచరణ.
- 80 వేల ఎకరాలకు నాణ్యమైన వరి విత్తనాల ఉత్పత్తి లక్ష్యం.
- 230 గ్రామాల్లో డ్రోన్ సేవలు అందుబాటు లోకి తీసుకురావాలని ప్రణాళిక.
- వ్యవసాయ యాంత్రీకరణ, గ్రీన్ మెన్యూర్, నైపుణ్యాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి.

**గుంటూరు, పెన్ సత్తా, జూన్ 18:** వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులు, నూతన సాంకేతికత, యాంత్రీకరణ, నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు, నలుగురు ప్రగతిశీల రైతులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అమలు చేయనున్నాం. రైతులు రెండు పంటలకే పరిమితం కాకుండా మూడో పంటను కూడా సాగు చేసే విధంగా క్రాప్ ప్లానింగ్ రూపొందిస్తున్నాం. నువ్వుల వంటి పంటలను సరైన సమయంలో సాగు చేయడం ద్వారా రైతులకు ఎకరానికి సుమారు రూ.30,000 వరకు అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

గుంటూరు జిల్లాలో సుమారు 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతోంది.

నాణ్య మైన విత్తనాల వినియోగంతో వరి దిగుబడులను 2 నుంచి 5 శాతం వరకు పెంచే అవకాశం ఉంది. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కనీసం 80 వేల ఎకరాలకు సరిపడా నాణ్య మైన వరి విత్తనాలను ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని నిర్దేశించాం.

విత్తన ఉత్పత్తిలో పాల్గొనే రైతులకు సాధారణ సాగుతో పోలిస్తే ఎకరానికి సుమారు రూ.20 వేల వరకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంది.

జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతోంది. అధిక దిగుబడులు, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగిన కొత్త పత్తి విత్తనాలను వచ్చే ఏడాది 20 వేల నుంచి 30 వేల ఎకరాల వరకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఎన్బిజి -1267 శనగ విత్తనం ద్వారా దిగుబడులు సుమారు 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. వచ్చే ఏడాది కనీసం 10 వేల ఎకరాల్లో ఎన్బిజి -1267 శనగ విత్తనాన్ని అందుబాటు లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. జిల్లాలో 20 వేల నుంచి 40 వేల ఎకరాల్లో మిర్చి సాగు జరుగుతోంది. మిర్చి రైతుల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు యాంత్రీకరణ, పురుగుమందుల వినియోగ నియంత్రణ, ఆధునిక డ్రైయింగ్ సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టాం. మిర్చి హార్వెస్టింగ్, డ్రైయింగ్ కోసం ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడానికి అధ్యయనం చేపట్టాం. ఈ ఏడాది 60 వేల ఎకరాలకు గ్రీన్ మెన్యూర్ అందించగా, వచ్చే ఏడాది కనీసం 80 వేల ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో ఉన్నాం. రైతులకు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు ప్రత్యేక యూట్యూబ్ ఛానళ్లను ప్రారంభించనున్నాం. ఈ నెల 22 నుంచి 24 తేదీల మధ్య ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా మెకనైజేషన్ మేళా నిర్వహించనున్నాం.

వ్యవసాయ యాంత్రీకరణ పై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లా లోని ఇతర ప్రాంతాల్లో కూడా మినీ మెకనైజేషన్ మేళాలను నిర్వహిస్తాం.

జిల్లా లోని సుమారు 230 గ్రామాల నుంచి ఒక్కో యువకుడిని ఎంపిక చేసి డ్రోన్ పైలట్ శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ప్రతి గ్రామంలో వ్యవసాయ అవసరాలకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం పై ప్రతి నెల సమీక్షలు నిర్వహిస్తూ ఫలితాల ఆధారిత పరిపాలనను అమలు చేస్తాం అని పెమ్మసాని తెలిపారు.




# యుతను మత్తుకు దూరం చేయడమే మా లక్ష్యం హోం మంత్రి అనిత












**పరవాడ, పెన్ సత్తా, జూన్ 18:** రాష్ట్రంలో మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించడంతోపాటు యువతను మత్తు కబంధ హస్తాల నుంచి విముక్తులను చేయటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం పరవాడ ఫార్మసిటీ లోని రీ సస్టైనబులిటీ పోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్లో విశాఖ రేంజ్ లో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 20,876 కిలోల గంజాయిని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనిత మీడియాతో మాట్లాడారు. విశాఖ రేంజ్ లోని ఐదు జిల్లాలలో 490 కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని ధ్వంసం చేసే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు, మీడియా సమక్షంలో ఈ దహన ప్రక్రియ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఏడాదిన్నర కాలంలో ఐదు సార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె గంజాయి నిర్మూలనకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల సహాయంతో జాతీయ అంతర్జాతీయ నేరస్తులపై మెగా పెట్టినట్లు చెప్పారు. ఇదే సందర్భంలో మొత్తుకు బానిసలైన యువతను రక్షించేందుకు ది అడిక్షన్ సెంటర్లు, కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విశాఖ రేంజ్ లో గంజాయి నిర్మూలనకు విశేష కృషి చేస్తున్న ఐదు జిల్లాల ఎస్పీలను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ గోపీనాథ్ జెట్టి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి ఎస్పీ తూహిన్ సిన్హా, ఐదు జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

# రాష్టం విధ్వంసం నుండి వికాసం వైపు...

- రాష్టంలో రెండేళ్ల పాలనలో నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి.
- ఇది మంచి ప్రభుత్వం.. స్వర్ణంధ్రను సాధించే కూటమి ప్రభుత్వం.
- రెండేళ్ల విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.






**కొత్తపేట, పెన్ సత్తా, జూన్ 18:** రాష్టం విధ్వంసం నుండి వికాసం వైపు, సంక్షోభం నుండి స్వర్ణాంధ్ర వైపు ఆంధ్రప్రదేశ్ రూపురేకలు మారుతున్నాయి అని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పేర్కొన్నారు. ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగు పెడతుంది అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో అయన జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సాయి, ఏపీ బిసి కోపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, కొత్తపేట నియోజకవర్గ అబ్జర్వర్ కన్నబాబు, ఆకుల రామకృష్ణ, పల్లి మంగాదేవి భీమరావు, కూటమి నాయకులతో పాల్గొన్నారు. ముందుగా కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపం నుండి మహిళా కార్యకర్తలతో కలిసి సైకిల్ ర్యాలీగా కాపు కళ్యాణ మండపం చేరుకున్నారు. అనంతరం కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకల స్టాల్స్ ను చూసి అక్కడ ఉన్న లబ్ధిదారులతో సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త చరిత్రను లిఖిస్తూ 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. సంక్షేమం, అభివృద్ధి సూపరిపాలనతో ఇది ప్రజల ప్రభుత్వం, ప్రగతి ప్రభుత్వం అనే ముద్రతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంది. తల్లికి వందనం నుండి స్త్రీ శక్తి వరకు, అన్నదాత సుఖీభవ నుండి ఎన్టీఆర్ భరోసా వరకు, మహిళా సాధికార నుండి యువత ఉపాధి వరకు, రాజధాని అమరావతి నిర్మాణం నుంచి ప్రపంచ స్థాయి పెట్టుబడుల ఆకర్షణ వరకు ప్రతి రంగంలోనూ ప్రతి పౌరుడు గర్వించేల మన కూటమి ప్రభుత్వం పురోగతిని సంధించింది అని తెలిపారు. అదే విధంగా ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లబ్ధిదారులకు అందబోతుంది అని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపటమని దానిలో ఆత్రేయపురం మండలం లొల్ల లాకులు ఆధునికరణ, వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి, రావులపాలెం మండలం దేవరపల్లి ఎం ఎస్ ఎం ఈ పార్క్ కొత్తపేట మండలం ఏనుగుమహల్ సబ్ స్టేషన్, కమ్మిరెడ్డి పాలెం రోడ్డు ఆలమూరు మండలం బడుగువానిలంక నాది కోత నివారణకు గో?వ్రేల్స్ నిర్మాణం, నియోజకవర్గంలో 36 విల్లాజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు మొదలు పెట్టాము అని తెలిపారు. అనంతరం రెండేళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా.

- గుండు కొట్టించుకుంటే మతి పోతుందా.
- ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాష.



**చింతకాని పెన్ సత్తా, జూన్ 18: ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని చింతకాని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంశం పై ఇరు పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం నడుస్తోంది.గురుకులాల టెండర్లలో ?2,000 కోట్ల నుండి ?3,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆధారాలతో ప్రశ్నించిన మాజీ ఐపీఎస్ అధికారి,బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేధావి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీకౌంటర్ గా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణలు, కామెంట్స్ వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.

నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిడ్డల నోళ్లు కొట్టి టెండర్లలో వేల కోట్ల అవినీతికి పాల్పడడమే కాకుండా, ఆ అవినీతిని ప్రశ్నించినందుకు వ్యక్తిత్వ హననం చేస్తూ,రూపూను అవహేళన చేస్తారా ఇది కేవలం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై జరిగిన దాడి కాదు తెలంగాణలోని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులపై జరిగిన దాడి నేటి ప్రెస్ మీట్ ద్వారా చింతకాని మండలం బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్స్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన వ్యక్తిగత, అహంకారపూరిత వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో చింతకాని మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు దర్శ బాలకృష్ణ,పరసగాని ఏడుకొండలు, కొల్లి బాబు,ఐతం ఆదినారాయణ,సంపంగుల వెంకన్న, ముప్పిడి వెంకన్న,పడిసాల తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కంటే మద్యం వ్యాపారమే ముఖ్యమా?.

- ప్రశాంత విశాఖను మద్యం కేంద్రంగా మార్చొద్దు!
- జీవో 363ను తక్షణం రద్దు చేయాలి.
- ఎంపీ భరత్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనం ఐద్వా.




**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 18:**విశాఖ, సూర్యలంక బీచ్‌లలో బీచ్ షాక్స్ ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 363 ను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తీవ్రంగా ఖండించింది. మహిళల భద్రత, యువత భవిష్యత్తు, విశాఖ సంస్కృతి, ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. జీవో 362ను నిరసిస్తూ గురువారం మద్దిలపాలెం బస్ కాంప్లెక్స్ వద్ద ఐద్వా ఆధ్వర్యంలో జీవో ప్రతుల దగ్ధం కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.ఎన్. మాధవి, జిల్లా కార్యదర్శి వై. సత్యవతి, జిల్లా ఉపాధ్యక్షురాలు బి. పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి డి. కొండమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విశాఖ ప్రజల ఆకాంక్షలకు, మహిళల భద్రతకు, యువత ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు.
విశాఖ ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలను ఐద్వా తీవ్రంగా ఖండిస్తోంది. అందరూ తాగుతున్నారు, తాగితే తప్పేంటి, ప్రజలు తాగకపోతే ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది? అని మాట్లాడటం ఒక ప్రజా ప్రతినిధికి ఏమాత్రం తగదు. ముఖ్యంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఒక ప్రముఖ విద్యా సంస్థ అధినేతగా ఉన్న వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత సిగ్గుచేటు. సమాజానికి మంచి విలువలు అందించాల్సిన స్థానంలో ఉన్నవారు మద్యం వినియోగాన్ని సమర్థించడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట.
ప్రభుత్వాల బాధ్యత ప్రజలను మద్యం వైపు ప్రోత్సహించడం కాదు. ప్రజల ఆరోగ్యం, విద్య, ఉపాధి, భద్రత, సంక్షేమాన్ని కాపాడడం. ప్రజలు తాగకపోతే ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించడం ద్వారా ప్రజల జీవితాలను మద్యం అమ్మకాలతో ముడిపెట్టే ప్రమాదకర మైన ఆలోచనను ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు తాగకపోతే ఆదాయం తగ్గుతుందని ఆందోళన చెందుతున్న ప్రభుత్వం, ప్రజల ఆస్తులను, ప్రభుత్వ భూములను, సహజ వనరులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెడుతున్నప్పుడు ప్రభుత్వానికి కలుగుతున్న నష్టాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు కట్టబెట్టడం ద్వారా కోట్లాది రూపాయల ప్రజా సంపదను కోల్పోతున్నప్పుడు గుర్తుకు రాని ఆదాయం, మద్యం అమ్మకాల విషయంలో మాత్రమే గుర్తుకు రావడం దురదృష్టకరం. విశాఖ ప్రజలు కోరుకునేది మద్యం షాపులు కాదు. మహిళలకు భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, నాణ్యమైన విద్య, క్రీడా మైదానాలు, మెరుగైన వైద్య సదుపాయాలు, తాగునీరు, గృహ వసతి వంటి ప్రాథమిక అవసరాలు. కానీ ప్రభుత్వం మాత్రం పర్యాటకం పేరుతో మద్యం వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రయత్నించడం ప్రజల భావాలను అవమానించడమే. ఇప్పటికే మద్యం కారణంగా మహిళల పై హింస, లైంగిక వేధింపులు, గృహ హింస, రోడ్డు ప్రమాదాలు, కుటుంబాల విచ్ఛిన్నం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో బీచ్ తీరం వెంబడి మద్యం విక్రయాలను ప్రోత్సహించడం మహిళల భద్రతను మరింత ప్రమాదంలోకి నెట్టే చర్య. కుటుంబాలు, మహిళలు, పిల్లలు ప్రశాంతంగా గడిపే బీచ్ ప్రాంతాలను మద్యం విక్రయ కేంద్రాలుగా మార్చడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం. విశాఖను గోవా తరహా మద్యం కేంద్రంగా మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరు. విశాఖ ప్రత్యేకత దాని ప్రకృతి అందాలు, ప్రశాంతత, సాంస్కృతిక విలువలు. వాటిని ధ్వంసం చేసి మద్యం సంస్కృతిని రుద్దే ప్రయత్నాలను ఐద్వా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బీచ్ షాక్స్ ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలకు అనుమతిస్తున్న జీవో నంబర్ 363 ను తక్షణం రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. మహిళల భద్రత, యువత భవిష్యత్తు, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బీచ్ ప్రాంతాలను మద్యం రహిత ప్రాంతాలుగా ప్రకటించాలి. పర్యాటక అభివృద్ధి పేరుతో మద్యం సంస్కృతిని ప్రోత్సహించే విధానాలను నిలిపివేయాలి. ప్రజల అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకొని విశాఖ ప్రశాంతత, సాంస్కృతిక విలువలను పరి రక్షించే చర్యలు చేపట్టాలి. లేని పక్షంలో మహిళలు, యువత, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులను సమీకరించి మరింత విస్తృత స్థాయిలో ఉద్యమాలు చేపడతామని ఐద్వా హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కె. కుమారి, భారతి, ఎం.మౌనిక, ఆర్. వరలక్ష్మి, పుష్ప, గౌరి, శాంతి , హేమ లత, లక్ష్మి, మణి, బేగం, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం.చంటి, కుమార్, వి .కృష్ణారావు, సింహాచలం, ఎన్ .ప్రకాశరావు, బి. లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## తాడి గ్రామాన్ని తరలించండి

ఎమ్మెల్యేకు నిర్వాసితుల వినతి



**పరవాడ, పెన్ సత్తా, జూన్ 18:**ఫార్మాసిటీ కాలుష్య పీడిత గ్రామం తాడిని తక్షణమే తరలించాలని గ్రామస్తులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కోరారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేని కలిసి ఈ మేరకు విన్నవించారు. ఎన్నికల సమయంలో దాడిని తరలిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు కోరారు. ఆడి గ్రామాన్ని తరలించే బాధ్యత నాదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల కూటమి నాయకులకు హామీ ఇచ్చారు. అవకాశమున్న ప్రతి సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ విషయాన్ని విన్నవిస్తున్నట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తెలిపారు. నిర్వాసితుల సంఖ్య పెరగటం, అదే సందర్భంలో పెరిగిన పరిహారం తత్వానికి మరింత భారంగా మారిందన్నారు. ఏది ఏమైనా తాడి గ్రామాన్ని తరలించే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో కూటమి నాయకులు బి అప్పారావు, డి నీలకంఠ రావు తదితరులు ఉన్నారు.

# భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం ఇస్తాం.





- పేరూరు ప్రాజెక్టు పరిశీలన సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హామీ.
- ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ తో కలిసి నియోజకవర్గంలో విస్తృత పర్యటన.
- ఆముదం విత్తనం వేస్తూ రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్.
- రైతుల పొలాలు, నసనకోట ఎంజేపీ పాఠశాల పరిశీలన.
- సేంద్రియ వ్యవసాయం పెరగాలి.. ప్లాస్టిక్ నిర్మూలన జరగాలన్న కలెక్టర్.
- ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన పరిటాల, కలెక్టర్ ల పర్యటన.

**సత్యసాయి, పెన్ సత్తా, జూన్ 18:**పేరూరు ప్రాజెక్ట్ కు నీరందించే పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ కోసం భూములిచ్చిన ప్రతి రైతుకు త్వరలోనే పరిహారం అందిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన ఎమ్మెల్యే పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతతో కలిసి రామగిరి, కనగానపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా గడిపారు. ముందుగా కనగానపల్లి మండల కేంద్రం లోని రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ చెరువు మరమ్మతులకు ఇప్పటికే 86 లక్షల రూపాయలు విడుదల చేయగా ఈ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. గతంలో చెరువు కట్ట తెగి పొలాలకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఉపాధి హామీ పథకం కింద అక్కడ పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతు శ్రీనాథ్ సాగు చేసిన వేరుసెనగ పంటను పరిశీలించారు. పంట ఎప్పుడు వేశారు, ప్రస్తుతం ఎలా ఉంది, దిగుబడి ఎంత వస్తుందన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత జీడిపల్లి రిజర్వాయర్ నుంచి – అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పేరూరు ప్రాజెక్ట్) వరకు జరుగుతున్న 54 కిలో మీటర్ల పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను పరిశీలించారు. వేపకుంట గ్రామ సమీపం లోని 32.2 వ కిలో మీటర్ వద్ద ఈ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక రైతులు పాల్గొన్నారు. అక్కడ పనుల పరిశీలన తర్వాత భానుకోట గ్రామ సమీపం లోని 30.6 వ కిలో మీటర్ వద్ద అక్విడెక్ట్ పనులను చూశారు. పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు.భూములిచ్చిన రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి పేరూరు ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. ప్రాజెక్టు మొత్తం కలియతిరుగుతూ మొత్తం అన్ని అంశాలు తెలుసుకున్నారు. రైతులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి రామగిరి మండలం దుబ్బార్లపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామగిరి మండలం గురించి అద్భుతంగా వర్ణించారు. సూర్య వంశంలో పుట్టిన శ్రీరామచంద్రుని తరహాలో ఇక్కడ సోలార్ ప్రాజెక్టు ఉందని, అలాగే హనుమంతుడు ఉన్నాడన్న విధంగా పవన విద్యుత్ ఉందని, అలాగే బంగారం నిక్షేపాలు దాగి ఉన్న నేల ఇది అని వర్ణించారు. అయితే ఇలాంటి నేలలో సాగునీటి కొరత ఒక్కటి ఉందని, దీనిని తీర్చడానికే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువను చేపట్టారన్నారు. ఈ పనులు ఇప్పటికే 30 శాతం పూర్తయ్యాయని, రైతులకు ఇవ్వాల్సిన పరిహారం తొందర్లోనే అందుతుందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల ఎకరాలకు నీరు అందుతుందని, అందుకే దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు చెప్పారు. అయితే ప్రాజెక్టు కోసం 2 వేల ఎకరాలు అవసరం ఉందని, ఇప్పటి వరకు 750 ఎకరాలు మాత్రమే సేకరణ జరిగిందన్నారు. రైతులు ముందుకొచ్చి భూములు ఇవ్వాలని కోరారు. అలాగే డ్రిప్ కు ఎలాంటి కొరత లేదని గత ఏడాది 14 వేల హెక్టార్లకు ఇచ్చామని, ఈ ఏడాది 15 వేల హెక్టార్లకు ఇస్తామని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ నుంచే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు 804 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. కానీ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం వలన పనులు ముందుకు సాగలేదని, భూమిలిచ్చిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ఇన్నేళ్లైనా రైతులు ఎక్కడా ఆగ్రహించకుండా ఓపిగ్గా ఉన్నందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. కచ్చితంగా రైతులందరికీ పరిహారం ఇప్పిస్తామని, త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి పరిటాల రవీంద్ర కల సాకారాన్ని చేస్తామని చెప్పారు. రైతులుగా మారిన కలెక్టర్, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్.
రామగిరి, కనగానపల్లి మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైతులుగా మారారు. కనగానపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన రైతు ఈడిగ వన్నూరప్ప వ్యవసాయ పొలంలో విత్తనం వేస్తూ రైతులుగా కనిపించారు. కలెక్టర్, శ్రీరామ్ తలపాగా చుట్టి పొలం లోకి దిగారు. వారిద్దరూ విత్తనం గొర్రు తోలగా ఎమ్మెల్యే సునీత ఆముదం విత్తనం వేశారు. రైతులు, అధికారులంతా దీనిని ఆసక్తిగా చూశారు. అనంతరం డీపీఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో నసనకోట, గంగంపల్లి గ్రామాల్లో నిర్వహించిన పెల్లెజేషన్ పీడీఎంఎస్ సోయింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రైతు శ్రీరాములు 5 ఎకరాల్లో పెల్లైజెడ్ సోయింగ్ డెమో నిర్వహించారు. రైతులకు ఎల్–నినో వాతావరణ పరిస్థితులకు చక్కటి పరిష్కారంగా పేలిటైజెడ్ పీడీఎంఎస్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. అనంతరం రైతు లక్ష్మి పొలంలో 5 ఎకరాలలో పీడీఎంఎస్ సోయింగ్ చేశారు. ఆముదం, అనుములు, కందులు, సజ్జలు , అలసందలు , గోరుచిక్కుడు వంటి 25 రకాల బయోడైవర్సిటీ విత్తనాలకు బీజామృతంతో విత్తనశుద్ధి చేసి బంకమట్టి, ఘన జీవామృతం, బూడిదతో పెలిటైజేషన్ చేసిన విత్తన గుళికలు ఘన జీవామృతంతో కలిపి విత్తారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆ తర్వాత రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ముత్యాలమ్మ మహిళా శక్తి – స్టీల్ రెంటల్స్ (భర్తన్ (స్టీల్) బ్యాంకు) ను ప్రారంభించారు. ప్లాస్టిక్ పేట్లు, గ్లాసుల స్థానంలో వీటిని వినియోగించేందుకు దీనిని తీసుకొచ్చారు. ప్లాస్టిక్ ను రూపు మాపే విధంగా స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించడం కోసమే దీనిని ప్రారంభించినట్టు చెప్పారు. ఇటీవల మనం తినే ప్రతి ఆహారాన్ని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకుంటున్నారని.. ఇది భవిష్యత్ లో తీవ్రమైన ప్రభావం చూపుతుందని కలెక్టర్ అన్నారు. కేవలం క్యాన్సర్ వంటివే కాకుండా జెన్యు పరంగా వచ్చే లోపాలు కూడా ఉంటాయన్నారు. అందుకే వీటి స్థానంలో స్టీల్ పాత్రలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నసనకోట ముత్యాలమ్మ ఆలయానికి ప్రతి వారం వేలాది మంది భక్తులు వస్తుంటారని.. వారు తినేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు ఎక్కడపడితే అక్కడ వేయడం వలన ఇక్కడి వాతావరణమే దెబ్బతింటోందన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తిగా పక్కన పెట్టి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, సిల్వర్ వంట పాత్రలు వినియోగించాలన్నారు. ఇక్కడ దుకాణాదారులు, గ్రామస్థులు మహిళలకు సహకరించాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఎమ్మెల్యే సునీతతో కలిసి పాఠశాల మొత్తం కలియతిరిగారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ఇందులో ఎమ్మెల్యే సునీత కృషి, ప్రోత్సాహాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ కంటే ధీటుగా పాఠశాల ఉందన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే సునీత ఆటలు ఆడారు. చల్లని సాయంత్రం వేళ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినిలు అంతా కలిసిపోయి.. క్రీడల్లో పాల్గొన్నారు.





## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.






**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 18:** జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసి హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు కీలక అంశాల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత మండలాలకు వెంటనే పంపించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను అవసరమైతే సమీప సచివాలయాలు, పాఠశాలలు లేదా ఇతర షెల్టర్లకు తరలించేలా ముందస్తు మ్యాపింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. షెల్టర్లలో ఆశ్రయం పొందే ప్రజలకు ఆహారం, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, లైట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.
ఈ–కేవైసీ, మన మిత్ర, క్రాప్ బుకింగ్, ఓడీఎఫ్ గ్రామాలు, డీఆర్‌డీఏ కార్యక్రమాలు, స్వచ్ఛాంధ్ర తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, పీఎం సూర్య ఘర్ యోజనలో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ఓడీఎఫ్ హోదాను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి డీఆర్‌ఓ వై. శ్రీనివాస్‌తో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఏసీ అన్నదాన సత్రం ప్రారంభం.







- ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్.
- రాష్ట్రం లోనే తొలి ఏసీ అన్నదాన సత్రంగా గుర్తింపు.
- దేవస్థానం చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు,ట్రస్టీలకు ప్రశంసలు.
- దేవస్థానం అభివృద్ధికి మరిన్ని చర్యలు.

**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 18:**కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు.
గురువారం ఉదయం విశాఖ బురుజు పేటలో గల కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ అన్నదాన సత్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఏసీ అన్నదాన సత్రం ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించారని,
ఈ సందర్భంగా కందుల నాగరాజు, ట్రస్టీలకు కూడా అభినందలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రం లోనే కనక మహాలక్ష్మి అమ్మవారి
దేవస్థానంలో ఏసీ అన్నదాన సత్రాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటు అయిన ధర్మకర్తల మండలి సభ్యులు ఈ దేవస్థానం అభివృద్ధికి చేస్తున్న కృషికి అభినందలు తెలియజేసారు. అలాగే దేవస్థానం చైర్మన్ కందుల నాగరాజు ఎక్కడ కూడా రాజీ పడకుండా అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ ఆలయ అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్నారని ప్రశంసలు అందజేశారు. దేవస్థానం చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ ఏసీ అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తాము కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంభందించి కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.
ఈ విషయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారం మరువ లేనిదని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. అధికారులతో సమన్వయంతో కలిసి తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి, ధర్మకర్తలు జి.ఎల్లయ్య, టి.నాగమణి, ఎం.నాగసుధ, టి.వేణి కుమారి, ఆర్.శైలజ, ఎస్.రామారావు, డి.శ్రీకాంత్, ఈఈ సిహెచ్.వి.రమణ, ఏఈ కే.ఎస్.ఎన్.మూర్తి, జి.ఎల్లయ్య కింగ్, రామారావు, పర్యవేక్షకులు పద్మజ, అనురాధ, రమణ, పిఆర్వో ప్రసాద్, దాతలు ఏ.బాలకృష్ణ, సందీప్ జైన్, సతీశ్, రామారావు, తీగల తాతాజీ, కేదార్నాథ్, బదిరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ పనులు త్వరత గతిన పూర్తి చేయాలి

సీనయ్యపాలెం గ్రామస్తుల వినతి

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 18:** జల జీవన్ మిషన్ పనులను తొరతగతిన పూర్తి చేసి త్రాగునీరు అందజేయాలని నక్కపల్లి మండలం ఉపమాక శివారు గ్రామం శీనయ్యపాలెం గ్రామస్తులు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ శివప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. గురువారం నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ స్కీమ్ నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన వాటర్ ట్యాంక్ ను పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ సందర్భంగా ఏ ఈ శివప్రసాద్ మాట్లాడుతూ నెల రోజులలో వాటర్ ట్యాంక్ పనులు పూర్తి చేసి త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో శీనయ్యపాలెం గ్రామ పెద్దలు, మునసా అప్పారావు, మునసా లోవరాజు, పెంకే రాజు,గంటా వంశీ,చింతాకుల అప్పలకొండ, పిల్లి చిన్న, పిల్లి కొండబాబు, కోశెట్టి అప్పలరాజు, దుంగా దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# కే.టీ.ఆర్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్న గిరిజన సంఘాలు.

- "ఇసుక సొసైటీ ఉపాధికి అడ్డు వస్తే" ఊరుకునేదే లేదు."
- "మీ రాజకీయ లబ్ధికోసం, ఆదివాసులను బలి చేయకండి."
- "గిరిజన ఉపాధికి మార్గం వేసిన వాడే" ఆదివాసి అభివృద్ధికి అడ్డు."
- "ఖబర్దార్ గిరిజనుల అభివృద్ధికి విఘాతం కల్పిస్తే ఊరుకునేది లేదు."
- "ములుగు జిల్లా లో ప్రతిపక్షంపై మండిపడుతున్న గిరిజన సంఘా నేతలు "

**"ములుగు జిల్లా పెన్ సత్తా, జూన్ 18:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఇసుక సొసైటీ ల ద్వారా ఉపాధి పొందుతూ ఇప్పుడిప్పుడే ఆర్థిక పురోగతి వైపు అడుగులు వేస్తున్న గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవద్దని ములుగు జిల్లా గిరిజన సంఘాల నాయకులు అన్నారు.. గురువారం వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీ.ఆర్.ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరా జరిగిన ఇసుక దోపిడీ గురించి పెదవి పెగల్చని కే.టీ.ఆర్ నేడు ప్రజా ప్రభుత్వంలో అక్రమాలకు తావు లేకుండా గిరిజనుల అభివృద్ధికి ఇతోధికంగా ఉపయోగపడుతున్న గిరిజన ఇసుక క్వారీలపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదాన్నారు... పేద ప్రజలకు ఉపాధిని ఇస్తున్న ఇసుక క్వారీలపై కే.టీ.ఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..
నిన్న మీరు గిరిజన ఇసుక క్వారీల గురించి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది అని తెలిపారు..
మీ ప్రభుత్వ హయాంలో ఇసుక రంగంలో జరిగిన దోపిడీ తెలంగాణ ప్రజలందరికీ తెలుసు. గిరిజన సొసైటీలకు సరైన అనుమతులు ఇవ్వకుండా, అడ్డగోలుగా ఓవర్‌లోడ్లు, జీరో వ్యాపారాలు నడిపింది ఎవరో జగమెరిగిన సత్యమే.
ఇరిగేషన్ క్వారీల పేరుతో ఏమి జరిగిందో, డబుల్ బెడ్‌రూమ్ ఇసుక పేరుతో ఎంత దోపిడీ జరిగిందో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. అంతేకాదు, అడ్డగోలుగా వ్యాపారం చేయించి గిరిజన సొసైటీలకు రావాల్సిన బిల్లులు కూడా ఇవ్వకుండా జరిగిన అన్యాయానికి మీరు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.. అంటూ అంతే కాకుండా,
ప్రస్తుతం ఇసుక వ్యాపారం ఎలా జరుగుతుందో తెలుసుకుని మాట్లాడండి. ఎక్కడైనా ఒక్క టన్ను ఓవర్‌లోడ్ వెళ్తుందా? ఎక్కడైనా జీరో బిజినెస్ జరుగుతుందా? దమ్ముంటే నిరూపించండి.
ఆధారాలు లేకుండా, పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేసి వేలాది మంది ఉపాధిపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తే, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. అలాంటి రాజకీయాలతో మీరు ప్రతిపక్షంలో ఉన్న స్థానం కూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది..
మీ ప్రభుత్వం సమయంలో కాళేశ్వరం పూడికతీత 25 నుంచి 30 కోట్లు క్యూబిక్ మీటర్లు టెండర్లు కి పిలిచి దోచుకుంటివి తింటివి ఆయన నీ అవినీతి కి అది సరిపోలేదా అని ఆరోపించారు..
-అప్పుడు మీ ప్రభుత్వం నేరేళ్ల ప్రజలు అక్రమ రవాణా ఆపమని కోరితే ఆ ప్రజలనీ కొట్టించి బెదిరించి లారీ లు తో గుద్దించి కేసు లు పెట్టించి బయ భ్రాంతులకు గురి చేసినప్పుడు ఎక్కడికి పోయి మాట్లాడవు.. నీ ప్రభుత్వం వచ్చిన తరువాత సంతోష్ రావు హరీష్ రావు మీరు నడపలేదా ఓవర్లోడ్లు జీరో లు అక్రమ రవాణా...ఈ ప్రభుత్వం లో ఎక్కడ అవినీతి జరుగుతుందో నిరూపించాలి.
-మీ ప్రభుత్వం హయం లో 2014-2023 వరకు మీరు ఎంత క్యూబిక్ మీటర్లు ఇచ్చారో బహిరంగ విచారణ కి రండి అపుడు టెండర్ లు అని మీ బినామీ ఆయన గుత్తేదారులు కి ఇచి ఇక్కడ ఉన్నా గిరిజనులు పొట్ట కొడితివి... కరీంనగర్, భూపాలపల్లి, పెదపల్లి, మహబూబ్నగర్ నారాయణపేట లో ఎంత క్యూబిక్ మీటర్లు పెర్మిషన్ ఇచ్చారు.. అపుడు భద్రాచలం ములుగు గిరిజనులకు ఎంత పెర్మిషన్ ఇచ్చారు... పెర్మిషన్ ఇస్తే ఇక్కడ కి లారీ లు బాగా వస్తాయి ఇక్కడ పెర్మిషన్ ఇవ్వకూడదు అనే ఆలోచన చేసి నువ్వు నీ బినామీలు పెర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకున్నారు బహిరంగ సభ కి మా గిరిజనులు మెత్తం సిద్ధం
ఇటుకలపాడు, జాజిరెడ్డిగూడెం ఇసుక క్వారీల నుంచి మీ పార్టీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన జీరో బిజినెస్ వ్యవహారాలను కూడా ప్రజలు మర్చిపోలేదు. ఆ ఘటనలపై సమాధానం చెప్పకుండా నేడు గిరిజన క్వారీలపై విమర్శలు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం.
ఇప్పుడు ప్రభుత్వం గిరిజన సొసైటీలకు న్యాయం చేస్తూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంటే అది మీకు అన్యాయంగా కనిపించడం ఆశ్చర్యకరం. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం మీకు ఇబ్బందిగా అనిపిస్తే ప్రజలే దానికి తగిన సమాధానం చెప్తారు..
-గిరిజనులు అయిన మేము బతకటం మీకు ఇష్టం లేదా ఎందుకు లేని పోని ఆరోపణలు చేసి ఇక్కడ ఉన్నా మంత్రులు మీద ఆరోపణలు చేసి మా పొట్ట కొట్టి రాజకీయ లబ్ధి పొందుతావు ఇంకా మీ హయాంలో చేసిన ఇసుక బిల్లులు ఇవకుండా 2019 -2023 నుంచి మమ్మలిని మోసం చేసి ఇంకా ఎందుకు అంత అసూయ మా గిరిజన మంత్రి మీద లేని పోని ఆరోపణలు తగదు ...
ఆయన ఈ ప్రభుత్వం లో మాకు ఉపాధి కల్పిస్తూ పారదర్శకంగా ఇసుక యొక్క రవాణా జరుగుతుంది ...అందుకు నిదర్శనం మా ప్రాంత లో పర్యటించి తెలుసుకోగలవు.
బహిరంగ చర్చకు మేము సిద్ధం ఇక్కడ మా గిరిజన ఉపాధికి ప్రభుత్వం తరపున ఎంత క్యూబిక్ మీటర్లు పెర్మిషన్ వచ్చిందో...నిజం తెలుసుకుని మాట్లాడు అని హెచ్చరించారు..నువ్వు నీ మనుషులు తో చేస్తే ఒక నీతి ఇంకొకరు చెస్తే తప్పా...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ క్వారీ లో జరిగే తీరు ప్రజలకి యావత్ పత్రిక సోదరులు కి తెలుసు... నువ్వు చెత్త మాటలు మానాలి ఎవడో చెప్పిన మాటలు విని ఒక పార్టీ కి అధ్యక్షుడు అయి ఉండి ఇంత దిగజారి మాటలు మాట్లాడుతావు అనుకోలేదు...ఇక నైనా ఆరోపణ చేసే ముందు తెలుసుకో ఎంత పెర్మిషన్ ఇచ్చారు 12 కోట్లా.. ? ఎంత అనే తెలుసుకో..?
ఇంకా దీనికి తోడు నీ బ్లాక్మెయిల్ గుండా గాలిని పెట్టుకుని మా క్వారీ లో డ్రోన్ ఎగిరవేయటానికి నీకు ఎవరు ఇచ్చారు.. ఆ డ్రోన్ లు ఎగురవేసిన వాలు, ఎలా గిరిజనులు క్వారీ లో డ్రోన్ లు ఎగురవేసి మా హక్కు లు కాలరస్తారు.. దీనికి తగిన పరిణామాలు ఉంటాయి అని మర్చిపోవద్దు ..ఆ డ్రోన్ లు ఎగురవేసిన వాలు, నీకు మాయ మాటలు చెప్పిన వాలు మా గిరిజన క్వారీ లు అమ్ముకుని ఎంత లబ్ధి పొందారో తెలుసుకో ముందు నువ్వు...?
పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా అగుపించినట్లు అవినీతి లో పీకలు దాక కురికపోయిన మీకు పక్షపాతంగా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేనటువంటి మంత్రులపైన ఆరోపణలు చేయడం మి దుర్బుద్ధికి నిదర్శనం. ఎ లాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడడం , మీ రాజకీయ మనుగడకే ప్రమాదకర, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది...

# నూకాంబిక హుండి లెక్కింపు



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 18:**ఉత్తరాంధ్ర ఇలవేల్పు, రాష్ట్ర పండుగ, గవరపాలెం వెలసిన నూకాంబిక అమ్మవారికి భక్తులు ద్వారా హుండి ద్వారా 50 రోజులలో భక్తులు సమర్పించిన ముదుపులు, మొక్కుబడులను గురువారం మండపములో హుండీ లెక్కింపు జరిగినది. సదరు లెక్కింపులో నగదుగా రూ 85, 81,185/- లు, బంగారం 20 గ్రాములు 100 మిల్లీగ్రాములు, వెండి 800 గ్రాములు వచ్చినది అని ఆలయ కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వసంతరావు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు,
కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు వారు మరియు భక్తులు పాల్గొన్నారు.౦

# కనకదుర్గ అమ్మవారి ఆలయములో హోమం, గోపూజ నిర్వహించారు.





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 18**: గవరపాలెం శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయములో నవమి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కే హరినారాయణ, కే శివకేశవ, ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో అమ్మవారి ఆలయం వద్ద హోమం, గోపూజ ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో పాల్గొన్న కాండ్రేగుల వెంకట సాంబశివరావు లలిత, పిళ్లా తారకేష్ రూపాదేవి, మద్దాల నాగ శివ ఉమామహేశ్వరి, యల్లపు మాధవరావు మహాలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, మరిదిమాంబ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 18:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాగిత అంగన్వాడి కార్యకర్త పి. వరహాలమ్మ అన్నారు. గురువారం
కాగిత అంగన్వాడీ కేంద్రం లో ప్రమోషన్ పొందిన 5 గురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో గ్రాడ్యుయేషన్ డే
జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం
నుండి ఐదుగురు విద్యార్థుల ను
ప్రభుత్వ పాఠశాల లో 1వ తరగతిలో జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు. యు పి స్కూల్ చైర్మన్ దేవవరపు ఉమామహేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో పిల్లలను చేర్పించి
బాగా చదివించాలని అన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల తల్లులను సన్మానం చేసారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చిన్నం నాయుడు, సచివాలయ పోలీస్ చరిష్మా,
ఎం. పి. పి. స్కూల్ ఉపాధ్యాయులు, ఎం ఎల్ హెచ్ పి ప్రశాంతి ఆశ కార్యకర్త రత్నం విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు



దేశంలో నకిలీ న్యాయవాదుల సమస్యకు అడ్డుకట్ట వేయడంతో పాటు న్యాయవాదుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జాతీయ స్థాయిలో డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తదితర సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని గురువారం నోటీసులు జారీ చేసింది. భారత బార్ అసోసియేషన్ (బీఏఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌లో ప్రతిపాదించిన ఆలోచన వినూత్నంగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దీనిని అమలు చేయడం సాధ్యమేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.

**ప్రతి న్యాయవాదికి ప్రత్యేక గుర్తింపు**

దేశవ్యాప్తంగా న్యాయవాదుల కోసం నేషనల్ డిజిటల్ రిజిస్ట్రీ ఫర్ లీగల్ ప్రొఫెషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఆర్ఎల్‌పీ) పేరుతో ఒక సమగ్ర డిజిటల్ వేదికను ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఇందులో ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ గుర్తింపు సంఖ్య (యూనిక్ నేషనల్ అడ్వకేట్ ఐడెంటిఫయర్) ఇవ్వాలని సూచించారు. అలాగే న్యాయవాది నమోదు స్థితి, విద్యార్హతలు, క్రమశిక్షణా చర్యల వివరాలు, ప్రాక్టీస్‌కు అర్హత వంటి సమాచారం రియల్‌టైమ్‌లో అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలని కోరారు. ప్రజలు, కోర్టులు లేదా సంబంధిత అధికారులు క్యూఆర్ కోడ్ ద్వారా న్యాయవాది వివరాలను వెంటనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**విభిన్న రాష్ట్రాల్లో విభజనతో సమస్యలు**

పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుతం దేశంలో సుమారు 18 లక్షల మంది న్యాయవాదులు నమోదై ఉన్నారు. అయితే వీరి వివరాలను ఒకే చోట సమగ్రంగా ధ్రువీకరించుకునే జాతీయ స్థాయి డేటాబేస్ లేదు. ప్రస్తుతం 23 రాష్ట్ర బార్ కౌన్సిళ్లు విడివిడిగా నమోదు ప్రక్రియలు నిర్వహిస్తున్నాయని, వీటి మధ్య ఏకరీతి ప్రమాణాలు లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక న్యాయవాది విద్యార్హతలు, నమోదు చెల్లుబాటు వంటి అంశాలను ప్రజలు తక్షణం తెలుసుకునే అవకాశం ప్రస్తుతం లేదని వివరించారు. ఆ పరిస్థితుల వల్ల నకిలీ సర్టిఫికెట్లతో లేదా తప్పుడు సమాచారంతో న్యాయవాదులుగా కొనసాగుతున్న వ్యక్తులను గుర్తించడం కష్టమవుతోందని బీఏఐ అభిప్రాయపడింది. అందుకే సాంకేతికత ఆధారిత శాశ్వత వ్యవస్థ అవసరమని పేర్కొంది.

**సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం**

పిటిషన్‌లో మరో ముఖ్య అంశంగా సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి రూపొందించాలని కోరారు. అడ్వకేట్స్ యాక్ట్-1961లోని సెక్షన్ 49 కింద బీసీఐ దీనికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు న్యాయవాదులు సోషల్ మీడియా వేదికల్లో కోర్టు హాజరులు, కేసుల వివరాలు, వ్యక్తిగత ప్రచారం కోసం వీడియోలు, రీల్స్, ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా పోస్టు చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**'అసభ్య వ్యాఖ్యలు చూస్తున్నాం'**

విచారణ సందర్భంగా సోషల్ మీడియా ప్రవర్తన అంశం ప్రస్తావనకు రావడంతో ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ వేదికల్లో కొందరు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. 'మేము కొన్ని నమూనాలను చూశాం. చాలా అసభ్యకరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. వాటికి న్యాయవృత్తితో ఎలాంటి సంబంధం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిజమైన న్యాయవాదులు వృత్తి నైతిక విలువలను గౌరవిస్తారని, న్యాయవాదిగా మారిన మొదటి రోజు నుంచే వృత్తి ధర్మం గురించి నేర్చుకుంటారని పేర్కొంది. న్యాయవృత్తిని అపకీర్తి పరుస్తున్న వ్యక్తులు నిజంగా వృత్తిపరమైన ప్రమాణాలను పాటించే న్యాయవాదులేనా అన్న సందేహం కూడా వ్యక్తం చేసింది.

**యువ న్యాయవాదులే భవిష్యత్తు**

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి యువ న్యాయవాదుల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువ న్యాయవాదులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. దేశంలోని కొన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల్లో యువ న్యాయవాదులు తమ స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకుని విద్యా కార్యక్రమాలు, న్యాయ అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. 'మన ఆశలన్నీ యువ న్యాయవాదులు, రాబోయే తరం న్యాయవృత్తి సభ్యులపైనే ఉన్నాయి' అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

**యూజీసీ పాత్ర కూడా కీలకం**

న్యాయ విద్యార్హతల ధ్రువీకరణ కోసం యూజీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. బీసీఐ గుర్తింపు పొందిన అన్ని న్యాయ కళాశాలల డిగ్రీ వివరాలను ఈ పోర్టల్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో న్యాయవాదుల విద్యార్హతలను సులభంగా ధ్రువీకరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో న్యాయ విశ్వవిద్యాలయాలను కూడా కేసులో పక్షాలుగా చేర్చాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

**పర్యవేక్షణ కమిటీ ప్రతిపాదన**

ఎన్‌డీఆర్ఎల్‌పీ అమలును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి పురోగతి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ స్థాయి న్యాయ పరిపాలన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా ఆ డిజిటల్ రిజిస్ట్రీని అభివృద్ధి చేయడానికి న్యాయ శాఖ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు



దేశవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు మరో 3 కోట్ల కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) జాబితాల నుంచి 2.21 కోట్ల మంది అనర్హులను తొలగించిన నేపథ్యంలో కొత్త లబ్ధిదారులను చేర్చేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**అనర్హుల జాబితాలో 8.51 కోట్ల మంది**

అనర్హుల తొలగింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలే తమ ప్రమాణాల ప్రకారం నిర్వహించాయని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఫోర్? వీలర్? వాహనాలు కలిగిన వారు సహా మొత్తం 8.51 కోట్ల మంది అనర్హుల జాబితాను కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ గుర్తించి రాష్ట్రాలకు పంపిందన్నారు. అందులో ఇప్పటివరకు 2.21 కోట్ల మందిని మాత్రమే రాష్ట్రాలు తొలగించాయని వివరించారు. కొన్ని రాష్ట్రాలు ఈ ప్రక్రియను పూర్తిచేయగా, మరికొన్ని రాష్ట్రాలు ఇంకా అనర్హులను గుర్తించే పనిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 79 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఖర్చు తగ్గించడం కాదని, నిజంగా అవసరమైన వారికి ఆహార ధాన్యాలు చేరేలా చూడడమేనని స్పష్టం చేశారు.

**ఆహార ధాన్యాలు పంపిణీ**

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేసే లక్ష్యం యథావిధిగా కొనసాగుతోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్? జోషి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ డిజిటలీకరణ వల్లే లబ్ధిదారుల వివరాల ధ్రువీకరణ సులభమైందన్నారు. ప్రస్తుతం పీఎంజీకేవై కింద పంపిణీ అవుతున్న ఆహార ధాన్యాల్లో 98.5 శాతం ఆధార్ ధ్రువీకరణ, ఈ-పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పీఓఎస్) యంత్రాల ద్వారా అందుతున్నాయని చెప్పారు.

**స్మార్ట్ గోదాములు, డిపోలు**

ఆహార ధాన్యాల నిల్వ, పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ గోదాములు, డిపోలు వంటి ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెడుతున్నామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. పూర్తిస్థాయి డిజిటల్ పంపిణీ వ్యవస్థ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కొవిడ్ తర్వాత ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన సహా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కారణంగా సుమారు 25 కోట్ల మంది కడు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. దీనిని ఐఎమ్?ఎఫ్?, నీతి ఆయోగ్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రస్తావించాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది ఆహార సబ్సిడీ భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, కేటాయించిన బడ్జెట్‌తోనే ప్రభుత్వం నిర్వహించగలదని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఏపీ పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పౌరసరఫరాల బియ్యం పక్కదారి పట్టకుండా బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడంతో పకడ్బందీగా సరఫరా జరుగుతోందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బాగా పర్యవేక్షించడంతో విజయవంతమైందని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు చెందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..



దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల్లో కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధి రేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగం వల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా, సుమారు 2,760 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనల కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదు కాని చిన్న చిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం మరియు ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు మరో మూడు రోజులే సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అభ్యర్థులకు కీలక సూచనలు చేసింది. జూన్ 21 (ఆదివారం) జరగనున్న ఈ పరీక్షకు ప్రశాంతంగా సిద్ధం కావాలని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్టీఏ 'ఎక్స్' వేదికగా విద్యార్థులకు భరోసానిస్తూ ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "మీరు ఎంతో కష్టపడి సిద్ధమయ్యారు. ఇప్పుడు మీ శ్రమపై నమ్మకం ఉంచాల్సిన సమయం వచ్చింది. ఆందోళన చెందకుండా, తగినంత విశ్రాంతి తీసుకుని పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చండి" అని పేర్కొంది. మే 3న జరిగిన పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్ యూజీ-2026 పరీక్ష రద్దయిన సంగతి తెలిసిందే. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఏ పునరుద్ఘాటించింది. పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అభ్యర్థులు అధికారిక సమాచారం కోసం ఎన్టీఏ వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని సూచించింది. పరీక్షల ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థుల కోసం 'మానస్' (14416) మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఎన్టీఏ సూచించింది. "ఒత్తిడికి లోనవుతుంటే మీరు ఒంటరి వారని భావించకండి. సహాయం కోరడం బలహీనత కాదు, అది మీ బలానికి నిదర్శనం" అని పేర్కొంది. నిర్ధారణ లేని సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కోరింది.

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు..

భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్‌ను భావిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి నుంచి పరిశ్రమలు, రవాణా రంగం వరకు అనేక అవసరాలకు ఉపయోగపడే ఈ స్వచ్ఛ ఇంధనాన్ని తక్కువ ఖర్చుతో తయారు చేయడం కోసం ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీకి చెందిన ఓ స్టార్టప్ కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఎండ, నీటిని ఉపయోగించి నేరుగా హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే ప్రత్యేక ప్యానెల్‌ను రూపొందించినట్లు ప్రకటించింది. జర్మనీలోని కార్ల్‌స్రూహే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కేఐటీ) నుంచి ఏర్పడిన 'ఫోట్రియాన్' అనే స్టార్టప్ ఈ ప్యానెల్‌ను అభివృద్ధి చేసింది. సాధారణంగా గ్రీన్ హైడ్రోజన్ తయారీకి ముందుగా సోలార్ ప్యానెల్‌లతో విద్యుత్ ఉత్పత్తి చేసి, దానితో ఎలక్ట్రోలైజర్ ద్వారా నీటిని విడదీసి హైడ్రోజన్‌ను పొందుతారు. అంటే రెండు వేర్వేరు వ్యవస్థలు అవసరం అవుతాయి. అయితే ఫోట్రియాన్ రూపొందించిన కొత్త ప్యానెల్‌లో ఈ రెండు దశలు అవసరం ఉండవని సంస్థ చెబుతోంది. ఏప్రిల్‌లో జర్మనీలో నిర్వహించిన హానోవర్ మెస్సే వాణిజ్య ప్రదర్శనలో ఒక చదరపు మీటర్ విస్తీర్ణం గల నమూనా ప్యానెల్‌ను సంస్థ ప్రదర్శించింది. ఈ ప్యానెల్ సూర్యరశ్మిని గ్రహించి, నీటిలోని అణువులను నేరుగా విడదీసి హైడ్రోజన్, ఆక్సిజన్‌లుగా మారుస్తుంది. ఇందులో ఎక్కడా విద్యుత్ ఉత్పత్తి జరగదు. 'ఫోటోక్యాటలిసిస్' అనే ప్రక్రియ ఆధారంగా ఈ సాంకేతికత పనిచేస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తాజా పరిశోధన కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగలిగే విధంగా ప్యానెళ్లను రూపొందించినట్లు ఫోట్రియాన్ వెల్లడించింది. చిన్న పరిశ్రమల నుంచి భారీ సౌర హైడ్రోజన్ కేంద్రాల వరకు వీటిని వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది.

## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు



పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రమంతి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ ఒప్పందంతో ముడిచమురు ధరలు తగ్గిన వెంటనే ఇంధన ధరలను తగ్గించలేమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన ఇదివరకు పెంచిన ధరలను వెంటనే తగ్గించలేమని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. తక్కువధరకు లభించే ముడిచమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని సురేశ్ గోపి తేల్చిచెప్పారు. ఇటీవల ఇంధన ధరల్లో నమోదైన పెరుగుదలపై స్పందించిన సురేశ్ గోపి, లీటర్?కు సుమారు రూ.3.94 మేర పెరుగుదల ప్రభావం మాత్రమే వినియోగదారలపై పడిందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గాయని చెప్పి వెంటనే ఆ పెరుగదలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. చౌకైన ముడి చమురును భారత్?కు తీసుకురావడనాకి హర్మూజ్ జలసంధి గుండా రవాణా చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఆ మార్గంలో నౌకల రాకపోకలు అధికంగా ఉండటంతో పరిస్థితలు సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు.

**పశ్చిమాసియా యుద్ధ ప్రభావం**

పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని సురేష్ గోపీ తెలిపారు. పెరిగిన వ్యయభారాన్ని కొంత మేర కేంద్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకునేలా పన్నుల్లో తగ్గింపు చేయలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు వ్యవస్థను కొనసాగించాల్సిన బాధ్యతను నిర్వర్తించాయని అన్నారు.

**కేరళలో ఎయిమ్స్ ఏర్పాటుపై వ్యాఖ్యలు**

కేరళలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్?) ఏర్పాటు అంశంపైనా సురేష్ గోపీ స్పందించారు. ఎయిమ్స్ ఏర్పాటు సాధారణ కొనుగోలు ప్రక్రియ కాదని, దీనికి నిర్దిష్ట విధానాలను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎయిమ్స్ కోసం గుర్తించిన ప్రదేశాల వివరాలను సంబంధిత కమిటీకి అందించాలని, అనంతరం ఆ ప్రదేశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య మంత్రి కే మురళీధరన్ ఎయిమ్స్‌ను కేరళలో ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చని చేసిన వ్యాఖ్యల్లో కొంత స్పష్టత లోపించిందని సురేష్ గోపీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చర్చించేందుకు తనను సంప్రదిస్తానని ఆరోగ్య మంత్రి చెప్పినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆహ్వానం అందలేదని వెల్లడించారు. ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ముగిశాయి. ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. తాజాగా ఇరు దేశాలు అధ్యక్షులు అవగాహన ఒప్పందంపై డిజిటల్ సంతకాలు కూడా చేశారు. ఈ ఒప్పందం కుదరడం వల్ల చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే ఈ యుద్ధం కారణంగా గత మూడు నెలలుగా చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతేకాకుండగా చమురు సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు ఏర్పాడ్డాయి. దీంతో ఈ ప్రభావం పూర్తిగా తొలగిపోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. చమురు, సహజవాయు సరఫరాలు సాధారణ స్థితికి చేరాయని షిప్పింగ్, బీమా సంస్థలు పూర్తిగా నమ్మిన తర్వాతే ధరలు స్థిరపడే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు..
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily
శుక్రవారం 19 జూన్ 2026

## సంపాదకీయం

## ఆవిష్కరణకు ఆకాశమే హద్దు


భారతీయ నిపుణుల సామర్థ్యంపై ఎలాంటి సందేహం లేదు -అత్యాధునిక, మార్గదర్శక ఆవిష్కరణలు చేయగల శక్తి వారికి ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తులైన టెక్నాలజీ సంస్థల్లో భారతీయులు, భారత సంతతికి చెందిన ఎగ్జిక్యూటివ్‌లు అత్యున్నత స్థానాల్లో నిలవడం ఇందుకు సాక్ష్యం. వ్యవస్థాపక నిర్వహణ, సాంకేతికరంగాల్లో -సంక్లిష్టమైన, ప్రపంచస్థాయి వ్యాపార సంస్థలను నిర్మించడంలో, ముందుకు తీసుకెళ్లడంలో భారతీయ నాయకత్వం అసాధారణ ప్రతిభను చాటుకుంది. ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో జరిగిన 'భారత్ ఇన్నొవేట్స్ 2026' కార్యక్రమం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించబడటమే ఈ సామర్థ్యానికి తాజా నిదర్శనం. వ్యూహాత్మక రంగాల్లో స్టార్టప్‌లను సహనంతో ఇంక్యుబేట్ చేయడం ద్వారా, ప్రపంచంలోనే అత్యుత్తమమైన వాటితో పోటీపడే అసాధారణ ఫలితాలు సాధించవచ్చని ఈ వేడుక నిరూపించింది. ప్రపంచవ్యాప్త ఆవిష్కరణలకు భారత్ ఒక నిలయం కాగల అవకాశం వాస్తవమైనదే. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ వేడుకలో ప్రతిపాదించిన మధ్యశక్తుల సహకారంవంటి విధానాల ద్వారా ఇది మరింత సాధ్యమవుతుంది. ఈ ఆవిష్కరణ ప్రశ్న, ఆంత్రోపిక్ సంస్థకు చెందిన అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడళ్లు- క్లాడ్ మిథోస్, ఫేబుల్ -అమెరికన్లు కానివారికి నిషేధించబడిన పరిణామాన్ని అర్థం చేసుకోవడంలో కీలకంగా మారింది.

ఈ నిషేధం కొంతమంది భారతీయ సంస్థలను, వినియోగదారులను ప్రభావితం చేసింది. ఒక్క సంస్థ మాత్రమే ఈ రంగాల్లో నెమ్మదిగా పురోగతి సాధించడానికి పదుల బిలియన్ డాలర్లు అవసరమవుతున్న పరిస్థితుల్లో, ఫ్రాంటియర్ ఏఐ లేదా సెమీకండక్టర్ టెక్నాలజీని కేవలం బలప్రయోగంతో సాధించడం సాధ్యం కాకపోవచ్చు. చాలామంది సాంకేతిక విధాన నిర్ణేతలు సూచిస్తున్న భారత్ ఏఐ "డిస్లాయ్‌మెంట్ సూపర్‌పవర్" కావాలన్న లక్ష్యం కూడా ఓటమి నిశ్చితమైన పోరాటం కావచ్చు. ఎందుకంటే నాలెడ్జ్ ఎకానమీ సామర్థ్యాలను ఏఐనుంచి రాబట్టుకోవాలనుకుంటున్నది భారత్ ఒక్కటే కాదు. అయినప్పటికీ, అవకాశాల క్షేత్రం ఇంకా విస్తృతంగానే ఉంది. అంతరిక్ష పరిశోధన, రక్షణ, మరి పదార్థ శాస్త్రాలువంటి డీప్ టెక్ రంగాలు ఇప్పటికీ తెరిచిన పోటీ మైదానాలే!

భారత్ ఆవిష్కరణ బాటలో ముందుకు సాగాలంటే, రెండు కీలక అంశాలు అవసరం. మూలధనానికి, ప్రతిభకు స్థిరమైన, ఆకర్షణీయమైన నిలయంగా మారాలి. మూలధనం విషయానికొస్తే, విజయం సాధించిన వారిపై విరుచుకుపడే నిరంకుశ అద్దె- వేటాడే ధోరణులను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. విజయం సాధించడమే ఒక శాపంగా మారే భయం, ఆవిష్కర్తలను భారత నేలపై వెన్నుచూపేలా చేయకూడదు. మరోవైపు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు- ఇతర దేశాల్లో మాదిరిగానే- అన్వేషణాత్మక, అత్యాధునిక వ్యాపార ప్రతిపాదనలను అదేస్థాయిలో మదింపు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. పన్ను విధానాలు స్పష్టంగా, ముందుగానే అంచనా వేయగలిగేలా ఉండాలి. ఆకస్మిక మార్పులు, అనిశ్చితి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ప్రతిభావంతుల విషయానికొస్తే, అవసరమైనది చాలా సరళమైనదే. అత్యున్నత ప్రతిభావంతులు తమ భవిష్యత్తును భారత్‌లోనే చూసుకోవాలి, తమ సామర్థ్యానికి, తాము కోరుకునే జీవనశైలికి ఇక్కడ ఒక "డెడ్ ఎండ్" తప్ప మరేమీ లేదని భావించి, పచ్చిక బయళ్లు ఎక్కువగా ఉన్న ఇతర దేశాలకు పరుగులు పెట్టే పరిస్థితి రాకూడదు.

ఇందుకోసం, పరిశుభ్రమైన గాలి, సమృద్ధిగా పట్టణ హరిత స్థలాలు, సరసమైన, విశ్వసనీయమైన ప్రజా రవాణా వంటి ప్రజా వస్తువులపై పెట్టుబడులు చాలా దూరం తీసుకువెళ్తాయి. విదేశాల నుంచి తిరిగివచ్చిన వారు అత్యధికంగా మిస్సవుతున్నది ఇవే అని గుర్తుంచుకోవాలి. ఎన్ని అవకాశాలు సృష్టించినా, నివాసయోగ్యత లోటు ఆ అవకాశాల ఆకర్షణను తుడిచిపెట్టేస్తుంది. ఒక శాస్త్రవేత్త, ఒక ఇంజినీర్, లేదా ఒక వ్యవస్థాపకుడు- తన పనిలో అంతర్జాతీయ స్థాయి సవాళ్లను ఎదుర్కొంటూనే, తన నగరంలో శ్వాస తీసుకోవడానికి, పిల్లలను పెంచడానికి, ప్రయాణించడానికి నిత్యం పోరాడాల్సిన పరిస్థితి ఉంటే- ఆ ద్వంద్వ భారం దీర్ఘకాలంలో నిలబడలేనిది.

భారతదేశంలోని కొన్ని పురాతనమైన, మొండిగా నిలిచిన సమస్యలే- నిజమైన ఆవిష్కరణాత్మక వ్యవస్థ ఏర్పడకుండా అడ్డుపడుతున్నాయి. శుభవార్త ఏమిటంటే- ఈ సమస్యలను పరిష్కరించడానికి అవసరమైనది రిస్క్ క్యాపిటల్ కాదు, రాజకీయ సంకల్పం. అంటే, డబ్బు కొరత కాదు సమస్య- విధానపరమైన ధృఢసంకల్పం, అమలు చేసే చిత్తశుద్ధి కొరవడిందే నిజమైన అడ్డంకి. రెగ్యులేటరీ సంస్థలను సరళతరం చేయడం, బ్యూరోక్రాటిక్ జాప్యాలను తగ్గించడం, న్యాయవ్యవస్థలో వాణిజ్య వివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయడంవంటి సంస్కరణలు- ఏ భారీ బడ్జెట్ ప్రకటనలకంటే ఎక్కువ ప్రభావం చూపగలవు. ప్రపంచ ఆర్థిక శక్తుల మధ్య మధ్యశక్తుల సహకారం అనే భావన ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, దాన్ని వాస్తవరూపంలోకి తీసుకురావడానికి భారత్ తన అంతర్గత గృహకార్యాన్ని ముందుగా పూర్తిచేయాల్సి ఉంటుంది. విదేశీ సదస్సుల్లో ప్రశంసలు అందుకోవడం వేరు, దేశీయంగా ఒక ఆవిష్కర్త తన ఆలోచనను వ్యాపారంగా మార్చుకునేటప్పుడు ఎదురయ్యే లైసెన్సింగ్ చిక్కులు, మూలధన కొరత, మానవ వనరుల వలసలు వంటి యథార్థ సవాళ్లను అధిగమించడం వేరు. ఏఐ, సెమీకండక్టర్ల వంటి అత్యంత మూలధన-ఇంటెన్సివ్ రంగాల్లో ప్రపంచ అగ్రగామిగా మారాలని ఆరాటపడే బదులు, తనకున్న బలాలను- వ్యవస్థాపక నైపుణ్యం, సాంకేతిక ప్రతిభ, యువ జనశక్తి వ్యూహాత్మకంగా ఉపయోగించుకుని, డీప్ టెక్ రంగాల్లో ఎంచుకున్న కొన్ని క్షేత్రాల్లో ప్రపంచస్థాయి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంపై దృష్టిసారించడం వివేకవంతమైన మార్గం. చివరిగా, భారత్ తన ప్రతిభావంతులైన పౌరులకు, వారు దేశం వదిలి వెళ్లకుండా, తమ కలలను ఇక్కడే నిజం చేసుకునేలా ఒక నమ్మదగిన, ఊపిరిసలిపే వాతావరణాన్ని అందించగలిగితే, నిజమైన ఆవిష్కరణాత్మక శక్తిగా ఎదగడం దూరం కాదు. ఇందుకు అవసరమైనది ఇంకొక సదస్సు కాదు, నిర్దిష్ట కాలపరిమితితో అమలు చేసే రాజకీయ చిత్తశుద్ధే!



## చేతికి చుక్కెదురు!?

మన చేతుల కండరాలు, కీళ్లు, నాడీ వ్యవస్థ వైవిధ్యమైన కదలికలకు అనుగుణంగా రూపొందినవి. కానీ ఆధునిక జీవనశైలి వీటిని ఒకే రకమైన, పునరావృతమైన కదలికలకు బలవంతంగా అలవాటు చేస్తోంది. రోజుకు గంటల తరబడి ఒక్క చేతిలోనే ఫోన్‌ను పట్టుకుని, ఒకే బొటనవేలితో స్క్రోల్ చేయడం వంటి అలవాట్లు- కండరాలు, స్నాయువులు, నాడులపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయి. మణికట్టును సహజమైన కోణంలో కాకుండా వంకర భంగిమల్లో ఎక్కువసేపు ఉంచడం వల్ల నాడులపై ఒత్తిడి పెరిగి, వాపు, నొప్పి, చేతి సామర్థ్యం తగ్గిపోవడంవంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. ఈ అతి-వినియోగం వల్ల తలెత్తే సమస్యల్లో మొదటిది "టెక్స్టింగ్ థంబ్". నిరంతరం టైప్ చేయడం వల్ల బొటనవేలి కీలు భాగాల్లో మంట, నొప్పి ప్రారంభమవుతుంది. రెండోది "ట్రిగ్గర్ ఫింగర్"- వేలును వంచినప్పుడు అది అకస్మాత్తుగా లాక్ అయిపోవడం, లేదా క్లిక్ అనే శబ్దంతో కదలడం. మూడోది, మరింత తీవ్రమైనది- "కార్పల్ టన్నెల్ సిండ్రోమ్". మణికట్టులోని ఒక సన్నని నాళం గుండా వెళ్లే మధ్యమ నాడిపై అధిక ఒత్తిడి పడినప్పుడు ఇది సంభవిస్తుంది. దీని లక్షణాలు చేతిలో తిమ్మిర్లు, బలహీనత, సూదులతో గుచ్చినట్లు అనిపించడం. నాలుగోది "రిస్ట్ టెండినిటిస్"- మణికట్టు చుట్టూ వాపు, నొప్పి. వీటితోపాటు నాడీ సంబంధిత మంట, వస్తువులను గట్టిగా పట్టుకునే శక్తి తగ్గడం వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ సమస్యలు కేవలం వయోజనులకే పరిమితం కాదు. చదువు, ఉద్యోగం, గేమింగ్, సోషల్ మీడియా కోసం స్క్రీన్ ముందు ఎక్కువ సమయం గడుపుతున్న యువతరం కూడా వీటి బారిన పడుతోంది. తప్పుడు భంగిమలో ఫోన్ చూడటం వల్ల ప్రభావం చేతులు, మణికట్టుకే పరిమితం కాదు- మెడ, భుజాల కండరాలపై కూడా అదనపు భారం పడుతుంది. అంటే, ఒక చిన్న అలవాటు శరీరం మొత్తం మీద ప్రభావం చూపగలదు.

ఈ సమస్యలను తొలి దశలోనే గుర్తించడం ముఖ్యం. బొటనవేలిలో నొప్పి, మణికట్టు బిగుసుకుపోవడం, వేళ్లలో అడపాదడపా తిమ్మిర్లు, చేతుల్లో బలహీనత, చిన్న వస్తువులను పట్టుకోవడంలో ఇబ్బంది వంటి సంకేతాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. వీటిని విస్మరిస్తే, దీర్ఘకాలిక నొప్పులుగా మారడమే కాకుండా, రోజువారీ సాధారణ పనులను కూడా కష్టతరం చేస్తాయి.

అయితే, ఈ సమస్యలకు పరిష్కారం మన చేతుల్లోనే ఉంది- అక్షరాలా! స్మార్ట్‌ఫోన్ వాడే అలవాట్లలో చిన్నచిన్న మార్పులు చేసుకోవడం ద్వారా వీటిని చాలావరకు నివారించవచ్చు. ప్రతి 20-30 నిమిషాలకు ఒకసారి తప్పనిసరిగా విరామం తీసుకోవడం మొదటి అడుగు. ఒక్క బొటనవేలుపైనే భారం వేయకుండా రెండు చేతులను ఉపయోగించడం మంచిది. ఫోన్‌ను పట్టుకునేటప్పుడు మణికట్టును వీలైనంత సహజమైన స్థితిలో ఉంచుకోవడం అవసరం. అనవసరమైన స్క్రీన్ సమయాన్ని తగ్గించుకోవడం, వీలైనప్పుడు టెక్స్టింగ్ బదులు వాయిస్-టు-టెక్స్ట్ ఫీచర్‌ను ఉపయోగించడం కూడా చేతులపై భారాన్ని తగ్గిస్తుంది. వీటితోపాటు, చేతులు, మణికట్టు కండరాలను సాగదీసే చిన్న వ్యాయామాలను రోజువారీ అలవాటుగా చేసుకోవడం ఎంతో ఉపయోగకరం.

ఒకవేళ నొప్పి తగ్గకుండా కొనసాగుతున్నా, రోజువారీ పనులకు ఆటంకం కలిగిస్తున్నా, లేదా తిమ్మిర్లు తరచుగా వస్తున్నా- వెంటనే వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం. ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన విశ్రాంతి, ఫిజియోథెరపీ, సరైన వ్యాయామాల ద్వారా ఈ సమస్యల నుంచి సులభంగా బయటపడే అవకాశం ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం నేటి జీవితంలో అనివార్యమైన భాగంగా మారిన ఈ సమయంలో, దాన్ని పూర్తిగా వదిలేయడం ఆచరణీయం కాకపోవచ్చు. కానీ సరైన అవగాహనతో, చిన్నచిన్న జాగ్రత్తలతో, సమతుల్యమైన అలవాట్లతో- సాంకేతికతను ఆస్వాదిస్తూనే, మన చేతుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది.

# కొండనాల్కకు మందేస్తే..!




భారతదేశంలో విషతుల్యమైన దగ్గు మందుల సమస్య పదే పదే తలెత్తుతూ, చిన్నారుల ప్రాణాలను బలిగొంటున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా చర్య చూస్తే, సమస్యను అర్థం చేసుకోవడంలోనే పెద్ద లోపముందని స్పష్టమవుతోంది. చిన్నారుల మరణాల ఎనిమిది నెలల తర్వాత, ప్రభుత్వం కనిపెట్టిన పరిష్కారం ఏమిటంటే- దగ్గు మందులను షెడ్యూల్ 'కె' జాబితానుంచి తొలగించడం. ఇప్పటివరకు ఈ షెడ్యూల్ కింద గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ దుకాణాల్లో కూడా ఈ మందులు అమ్మకానికి అనుమతి ఉండేది. ఇప్పుడు అన్ని దగ్గు మందులకూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి చేశారు. ఆచరణలో చాలావరకు ఇప్పటికే ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే అమ్ముడవుతున్నా సరే. ఇది సమస్యను అమ్మకాల పద్ధతిగా చూడటమే తప్ప, అసలు సమస్య ఏమిటో గుర్తించకపోవడమే. ప్రశ్న ఇక్కడ ఉంది- ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి చేయడం వల్ల కల్తీ ఆగుతుందా? ఎలా ఆగుతుంది? సమస్య మందులు ఎలా అమ్ముడవుతున్నాయన్నది కాదు, ఏం అమ్ముడవుతున్నాయన్నదే. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉన్నా, అందులో రాసిచ్చిన మందే విషంతో తయారైనదైతే, ఆ చీటీ ఏం చేస్తుంది? ఇది గొంతు సమస్యకు తల నొప్పికి మాత్రిచ్చినట్టుంది.

డైఎథిలీన్ గ్లైకాల్ అనేది పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించే, నియంత్రిత రసాయనం. ఇది అనుమతించదగిన పరిమితికి మించి దగ్గు మందుల్లో కలిస్తే, అది మూత్రపిండాల వైఫల్యానికి దారితీసి ప్రాణాంతకమవుతుంది. ఇది కొత్త సమస్య కానేకాదు. భారతదేశంలో 1972 నుంచే డీఈజీ విషప్రయోగ ఉదంతాలు నమోదవుతున్నాయి. 2020, 2022, 2023 సంవత్సరాల్లో కూడా ఇలాంటి సామూహిక విషప్రయోగాలే చోటుచేసుకున్నాయి. గత అక్టోబర్‌లో మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో కనీసం 22మంది చిన్నారులు దగ్గు మందు తాగి మృత్యువాతపడిన ఘటన దీనికి తాజా ఉదాహరణ. ఇది కేవలం దేశీయ సమస్యగా మిగలలేదు. భారత్‌లో తయారైన దగ్గు మందులు గాంబియా, కామెరూన్, ఉజ్బెకిస్తాన్‌లలో కూడా చిన్నారుల సామూహిక మరణాలకు కారణమయ్యాయి. అంటే ఈ సమస్య మన దేశ ఔషధ పరిశ్రమ ప్రతిష్ఠపై, ప్రపంచవ్యాప్తంగా నీలినీడలు పరుస్తున్న తీవ్రమైన వ్యవస్థాగత వైఫల్యం. అరవై ఏళ్లుగా పునరావృతమవుతున్న ఈ ముప్పును ఒక సాధారణ నిబంధనను సవరించడం ద్వారా పరిష్కరించాలనుకోవడం, వ్యాధి నిర్ధారణ తప్పుగా చేసినప్పుడు ఎలాంటి చికిత్స ఇచ్చినా ఫలితం ఉండదన్న వాస్తవాన్ని విస్మరించడమే.

ఈ సమస్యకు మూలకారణాలు ఏమిటో ఇప్పటికే స్పష్టంగా తెలిసినవే, పదే పదే నిర్ధారణ అయినవే. మొదటిది- తయారీ యూనిట్లు నియంత్రణ లేని పరిస్థితుల్లో పనిచేస్తున్నాయి. గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్ పేరుకే ఉన్నా, వాస్తవంలో పాటించేవారు తక్కువ. రెండోది- దీర్ఘకాలిక సిబ్బంది కొరత, అస్తవ్యస్తమైన తనిఖీలు, వీటికి తోడు అవినీతి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య తగినంత లేకపోవడంవల్ల, వేలాది తయారీ యూనిట్లను సరిగా పరిశీలించడం అసాధ్యమవుతోంది. మూడోది- బహిరంగంగా రద్దు చేసిన లైసెన్సులు, ప్రజల దృష్టి సడలిన వెంటనే నిశ్శబ్దంగా పునరుద్ధరించబడుతున్నాయి. ఇది శిక్షను ప్రదర్శనగా మార్చి, బాధ్యతను ఎగవేసే ఎత్తుగడ. నాలుగోది- డాక్టర్లు, ఫార్మసిస్టులు తమ సొంత కుటుంబ ఫార్మసీల ద్వారా ప్రయోజనం పొందుతూ, ప్రయోజన వైరుధ్య నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఇది ప్రిస్క్రిప్షన్ నిబంధనను మరింత నిరర్థకం చేస్తుంది- ఎందుకంటే ఆ చీటీ ఇచ్చేవారే, దాన్ని అమ్మేవారే ఒకటే వ్యవస్థలో భాగమైతే, నియంత్రణ ఎక్కడిది? ఐదోది- విషప్రయోగ లక్షణాల సమూహాలను గుర్తించి హెచ్చరించే వ్యవస్థ డాక్టర్లకు అందుబాటులో లేదు. ఒక ప్రాంతంలో ఒకేసారి అనేక మూత్రపిండాల వైఫల్య కేసులు వచ్చినా, వాటిని అనుసంధానించి కారణాన్ని వెంటనే పట్టుకునే యాంత్రికత లేదు. ఆరోది- సమర్థవంతమైన మందుల ఉపసంహరణ యాంత్రికత లేకపోవడం. దీనివల్ల కల్తీ బ్యాచులు మార్కెట్లో అలాగే చలామణీలో ఉండి, మళ్లీ మళ్లీ మరణాలకు కారణమవుతున్నాయి. ఏడోది- ప్రతి బ్యాచ్ ముడిసరుకు, తుది ఉత్పత్తిని పరీక్షించాలని, రికార్డులు నిర్వహించాలని నిబంధనలు ఉన్నా, ఇన్‌పుట్ల చైన్-ఆఫ్-కస్టడీ డాక్యుమెంటేషన్ ఎక్కడా కనిపించదు. ముడిసరుకు ఎక్కడినుంచి వచ్చింది, దాన్ని ఎవరు ఎప్పుడు పరీక్షించారు అన్న ఆనవాళ్లే లేకపోతే, కల్తీ ఎక్కడ జరిగిందో గుర్తించడం కష్టమవుతుంది.

ఈ లోపాలన్నీ కలిసి సూచించేది ఒకటే- పేలవమైన నియంత్రణ, పారదర్శకత, బాధ్యతలకు నిరోధకంగా ఉన్న ఒక వ్యవస్థను. దీనికి పూర్తి భిన్నంగా, అమెరికా అనుభవాన్ని గుర్తుచేసుకోవడం అవసరం. 1937లో అమెరికాలో సల్ఫానిలమైడ్ ఎలిక్సిర్ విషాదం తర్వాత, ఔషధ చట్టాలను కఠినతరం చేసి, కట్టుదిట్టమైన నియంత్రణ అమలు చేశారు. దీని ఫలితంగా అమెరికాలో 'డెగ్' మరణాలు పూర్తిగా నిర్మూలించబడ్డాయి. అంటే ఈ సమస్యకు పరిష్కారం తెలియనిది కాదు- అమలు చేసే రాజకీయ సంకల్పం కొరవడిందే సమస్య.

ప్రతిసారి సామూహిక విషప్రయోగం జరిగిన తర్వాత, భారత అధికార యంత్రాంగం ఒక సుపరిచితమైన చక్రంలో పడిపోతుంది- మొదట తిరస్కారం, తర్వాత తాత్కాలిక కఠిన చర్యలు, చివరికి బ్యాండ్-ఎయిడ్, పరిష్కారాలు. ఇప్పుడు అమల్లోకి తెచ్చిన ప్రిస్క్రిప్షన్ నిబంధన కూడా ఈ చక్రంలో మరో అంకమే. డాక్టర్ ప్రిస్క్రిప్షన్లను సైతం బూటకంగా సంపాదించుకోవడం సాధ్యమే- అది మరో సమాంతర కుంభకోణం తప్ప మరేమీ కాదు. చివరగా, ప్రభుత్వం ప్రిస్క్రిప్షన్-మాత్రమే అమ్మకాలను ఎలా అమలు చేయాలని భావిస్తోంది? యాంటీబయాటిక్స్ విషయంలోనే భారత్ ప్రిస్క్రిప్షన్-మాత్రమే అమ్మకాలను నిర్ధారించలేకపోయింది. అదే సమయంలో యాంటీబయాటిక్ అతి-ప్రిస్క్రిప్షన్‌ను కూడా అరికట్టలేకపోయింది. ఈ రెండు వైఫల్యాలు కళ్లముందు ఉండగా, దగ్గు మందుల పరిస్థితి భిన్నంగా ఉంటుందని ఆశించడానికి ఎలాంటి కారణమూ లేదు. అసలు సమస్య పంపిణీ నియంత్రణ కాదు, తయారీ నాణ్యత నియంత్రణ. ఔషధ నియంత్రణ సంస్థలను బలోపేతం చేయడం, ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచడం, లైసెన్సు రద్దును శాశ్వతంగా అమలు చేయడం, రియల్-టైమ్ బ్యాచ్ టెస్టింగ్ డేటాను పబ్లిక్‌గా అందుబాటులో ఉంచడం, తక్షణ రీకాల్ యాంత్రికతను నెలకొల్పడం- ఇవే నిజమైన పరిష్కారాలు. వీటిని వదిలి, కాగితంపై ఒక చీటీని తప్పనిసరి చేయడం ద్వారా సమస్యను పరిష్కరించామని భావించడం, వ్యవస్థాగత వైఫల్యాన్ని పాలనాపరమైన మెరుగుదలగా మభ్యపెట్టే ఎత్తుగడే. చిన్నారుల ప్రాణాలు ఇంకా బలిపీఠంపైనే ఉన్నాయని, ఈ కొత్త నిబంధన వాస్తవ సమస్యను తాకలేదని ప్రభుత్వం గుర్తించాలి. లేకపోతే, మరో విషాదం వరకు ఈ చర్చ మరుగున పడిపోతుంది- ఎప్పటిలాగే!




జీవితమనే సముద్రంలో ప్రయాణిస్తున్నప్పుడు, ప్రతి పెద్ద అలా మనల్ని ముంచేస్తుందని, ప్రతిసారీ నౌక కూలిపోతే ఇక లేచి నిలబడలేమని భయపడే క్షణాలు తప్పవు. డేనియల్ డెఫో తన "రాబిన్సన్ క్రూసో"లో చెప్పినట్టు, ప్రతి తుఫాను మనం మళ్లీ తేలబోమని అనిపించేంత భీకరంగా ఉంటుంది. కానీ అలలు ఎంత బలంగా కొట్టినా, నౌక ఎంతగా వొంగినా, అది మళ్లీ నిలబడుతుంది. ఎందుకంటే దాన్ని అలాగే తయారు చేస్తారు. మన మనసు కూడా అంతే. కష్టాలు వచ్చినప్పుడు అన్నీ అంతమైపోయాయని అనిపించినా, ఆ క్షణమే మన బలానికి పరీక్ష. తుఫాను శాశ్వతం కాదు, మన లేచి నిలబడే శక్తి శాశ్వతం. భయం వచ్చినా, ఆశను వదలకపోవడమే నిజమైన ధైర్యం.

-మహాదేవ

వింతల్లో వింతలు

## పచ్చబొట్టుతో 'పొడిచాడు'!



డచ్ మహిళ జోకీ (52) కథ నెట్టింట్లో సంచలనం రేపింది. తన ఎక్స్-బాయ్‌ఫ్రెండ్ ఆన్‌లైన్‌లో కొన్న చౌక టాటూ మిషన్‌తో ఆమె శరీరంపై దాదాపు 250 టాటూలు బలవంతంగా వేశాడు. ఆమె ముఖం, కళ్ళ దగ్గర, ముక్కు మీద కూడా టాటూలు చేశాడు. మద్యం, మాదకద్రవ్యాలతో ఆమెను నిస్సహాయురాలిగా మార్చి ఈ హింస సాగించాడని ఆరోపణ. సంబంధం విడిపోయాక పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఆమె అంగీకారంతోనే చేశానని అతను వాదించడంతో కేసు నిలిచిపోయింది. ఇప్పుడు భారీ ఖర్చుతో లేజర్ తొలగింపు చికిత్స చేయించుకుంటున్న జోకీకి, స్ప్రిజ్ట్ వాన్ టాటరీ సంస్థ క్రౌడ్‌ఫండింగ్‌తో అండగా నిలిచింది. ముఖంపై టాటూలు ఇప్పటికే తొలగిపోయాయి. నేను లేచి నిలబడగలిగాను, మరొకరూ నిలబడగలరు' అంటూ జోకీ స్ఫూర్తినిస్తోంది.

# క్రోయేషియాపై ఇంగ్లాండ్ ఘన విజయం..
# 4-2తో సూపర్ విక్టరీ!

ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ ా ఓపెనింగ్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ టీమ్ అద్భుత ప్రదర్శన చేసింది. టెక్సాస్‌లోని డల్లాస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో క్రోయేషియాపై 4-2 తేడాతో ఇంగ్లాండ్ ఘన విజయం సాధించి తమ వరల్డ్ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. కొత్త హెడ్ కోచ్ థామస్ తుచెల్ నేతృత్వంలో ఇంగ్లాండ్‌కు ఇది తొలి మేజర్ టోర్నమెంట్ విజయం.

ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ స్టార్ ఆటగాడు హ్యారీ కేన్ రెండు గోల్స్‌తో చెలరేగాడు. మ్యాచ్ 12వ నిమిషంలో లభించిన పెనాల్టీని గోల్‌గా మలిచి ఇంగ్లాండ్‌కు తొలి ఆధిక్యాన్ని అందించిన కేన్. ఆ తర్వాత 42వ నిమిషంలో హెడర్ ద్వారా మరో అద్భుత గోల్ చేశాడు. ఈ గోల్‌తో ఇంగ్లాండ్ తరఫున అత్యధిక వరల్డ్ కప్ గోల్స్ (10 గోల్స్) చేసిన గ్యారీ లినెకర్ రికార్డును కేన్ సమం చేశాడు.

మరోవైపు ఇంగ్లాండ్ డిఫెన్స్ లోపాలను వాడుకుంటూ క్రోయేషియా మొదటి సగంలో గట్టి పోటీనిచ్చింది. 36వ నిమిషంలో మార్టిన్ బాతురినా, ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి పెటార్ ముసా గోల్స్ చేయడంతో తొలి సగం ముగిసేసరికి స్కోరు 2-2 తో సమమైంది. ఇక రెండో సగంలో ఇంగ్లాండ్ ఆటతీరు పూర్తిగా మారిపోయింది. కోచ్ తుచెల్ ఇచ్చిన హాఫ్-టైమ్ స్పీచ్ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు తెలుస్తుంది. దీంతో సెకండ్ హాఫ్ ప్రారంభమైన కేవలం రెండు నిమిషాలకే (47వ నిమిషంలో) యువ స్టార్ జూడ్ బెల్లింగ్‌హామ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో ఇంగ్లాండ్‌ను



3-2 ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత మ్యాచ్ ముగియడానికి మరో ఐదు నిమిషాలు ఉండనగా (85వ నిమిషంలో), సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మార్కస్ రాష్‌ఫోర్డ్, బుకాయో సాకా అందించిన పాస్‌ను గోల్‌గా మలిచి ఇంగ్లాండ్ విజయాన్ని 4-2 తో ఖాయం చేశాడు. దీంతో దాదాపు 15 ఏండ్ల తర్వాత ఒక స్టార్ జట్టును ఇంగ్లాడు జట్టు మట్టికరిపించింది. ఇక ఈ గ్రూప్‌లో ఇంగ్లాండ్ తమ తదుపరి మ్యాచ్‌లో ఘనాతో, క్రోయేషియా జట్టు పనామాతో తలపడనున్నాయి

## బీసీసీఐ కీలక నిర్ణయం!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2027 సీజన్‌కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి  కీలక ప్రకటన చేసింది. క్యాష్ రిచ్ లీగ్ ఇరవయ్యవ ఎడిషన్.. గత సీజన్‌తో పోలిస్తే దాదాపు రెండు వారాల ముందే ఆరంభం అవుతుందని వెల్లడించింది. కాగా గతేడాది ఐపీఎల్ మార్చి 28న మొదలై.. మై 31న ఫైనల్‌తో ముగిసిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్ వేదికగా జరిగిన టైటిల్ పోరులో.. డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. గుజరాత్‌ను చిత్తు చేసి ట్రోఫీని ముద్దాడింది. ఇక వచ్చే సీజన్ విండో గురించి బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా కీలక వ్యాఖ్యలు చేశాడు.గ్రా×తో మాట్లాడుతూ.. మార్చి 10 నుంచి మే 15 మధ్య టోర్నీ నిర్వహణ కోసం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపాడు. "ఈ ఏడాది ఐపీఎల్ 28 మార్చిలో మొదలై.. మే 31న ముగిసింది. నిజానికి మే 15 తర్వాత చాలా చోట్ల వాతావరణం కారణంగా ఇబ్బందులు తలెత్తాయి. కొన్నిచోట్ల ముందుగానే రుతుపవనాల రాకతో వర్షం పడింది. అందుకే వచ్చే ఏడాది నుంచి షెడ్యూల్ మార్చాలని అనుకుంటున్నాం. ఇందుకు సంబంధించి మా జనరల్ మేనేజర్‌కు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాను. మార్చి 10- మే 15 మధ్య టోర్నీ జరిగేలా షెడ్యూల్ వీలు అవుతుందో చూడమన్నాను.  ప్లే ఆఫ్స్, ఫైనల్‌కు వర్షం అడ్డంకిగా మారకుండా ముందుగానే చర్యలు తీసుకోవాల్సి ఉంది. వాతావరణ పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడడం కంటే షెడ్యూల్‌లో మార్పు చేస్తే బాగుంటుందనే యోచనలో ఉన్నాము" అని దేవజిత్ సైకియా తెలిపాడు.

## స్పోర్ట్స్

## భారత హాకీ స్టార్ మన్‌ప్రీత్ సింగ్ సరికొత్త రికార్డు.. దిలీప్ టిర్కీ రికార్డు బ్రేక్



భారత హాకీ జట్టు  స్టార్ ఆటగాడు మన్‌ప్రీత్ సింగ్ చరిత్ర సృష్టించాడు. దేశం తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. నెదర్లాండ్స్‌లోని రోటర్‌డామ్‌లో జర్మనీతో జరిగిన ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగడం ద్వారా మన్‌ప్రీత్ తన 413వ మ్యాచ్ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో హాకీ ఇండియా ప్రస్తుత అధ్యక్షుడు దిలీప్ టిర్కీ  పేరిట ఉన్న 412 మ్యాచ్‌ల రికార్డును మన్‌ప్రీత్ అధిగమించాడు. ఈ చారిత్రక ఘనతను గుర్తిస్తూ హాకీ ఇండియా.. మన్‌ప్రీత్ సింగ్‌ను అభినందించి, రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. పదిహేనేళ్లుగా భారత హాకీ జట్టుకు మన్‌ప్రీత్ గుండెకాయలా నిలుస్తున్నాడని, ఆయన నిలకడ అసాధారణమని కొనియాడింది. 2011లో 19 ఏళ్ల వయసులో భారత జట్టులోకి అడుగుపెట్టిన మన్‌ప్రీత్, టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు సాధించిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ప్రపంచంలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో మన్‌ప్రీత్ ఐదో స్థానంలో నిలువడం విశేషం. ఈ మైలురాయిపై మన్‌ప్రీత్ సింగ్ స్పందిస్తూ.. 'భారత్ తరఫున ఇన్ని మ్యాచ్‌లు ఆడటం గర్వంగా ఉంది. ఈ విజయాన్ని నా సహచరులకు, కుటుంబసభ్యులకు అంకితం చేస్తున్నా' అన్నాడు. ఒలింపిక్ స్వర్ణం, ప్రపంచ కప్ గెలువాలనేదే తన లక్ష్యమని ఆయన స్పష్టంచేశాడు. హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ మాట్లాడుతూ.. 'మన్‌ప్రీత్ అంకితభావం, నిలకడకు ఈ రికార్డు నిదర్శనం. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తి' అని ప్రశంసించారు. హాకీ ఇండియా సెక్రెటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మన్‌ప్రీత్‌ను ప్రశంసించారు.



# పింక్ వైబ్స్‌లో నభా నటేష్... ఫ్యాన్స్‌ను ఫిదా చేసిన లక్కీ లుక్!

టాలీవుడ్ 'ఇస్మార్ట్ బ్యూటీ' నభా నటేష్ తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో ఆమె దేవకన్యలా మెరిసిపోతున్న స్టూడియో పోర్ట్రెయిట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. కేవలం మోడ్రన్ దుస్తుల్లోనే కాదు, ట్రెడిషనల్ లుక్‌లోనూ తనను కొట్టేవారే లేరని ఈ కన్నడ కస్తూరి నిరూపించింది. "ఒష్ట్రవ ంశీట్అవంం శీట ంఆఎజూశ్రీఎ ఎవఅఅస్త్ర" అంటూ నభా పెట్టిన క్యాప్షన్, ఆమె క్యూట్ స్మైల్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**దేవకన్యలా మెరిసిన ఇస్మార్ట్ పాప:**

ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో నభా నటేష్ వేసుకున్న కాస్ట్యూమ్ చాలా రిచ్‌గా, క్లాసిక్‌గా ఉంది. ప్యాస్టెల్ డస్టీ-రోజ్ కలర్ జార్జెట్ చీరపై చేసిన జర్దోజీ ఎంబ్రాయిడరీ, చిన్న చిన్న క్రిస్టల్ డిజైన్స్ ఆమెకు రాయల్ లుక్ తెచ్చిపెట్టాయి. ఇక దీనికి మ్యాచింగ్‌గా బంగారు తీగలతో హెవీగా వర్క్ చేసిన షీర్ బ్లౌజ్, దానికి ఉన్న టాసెల్ స్లీవ్స్ డ్రెసింగ్ స్టైల్‌ను మరింత నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

**ముత్యాల హారం.. తలలో గులాబీలు:**

ఈ ట్రెడిషనల్ లుక్‌కు తగ్గట్టుగా నభా జ్యువెలరీ సెలక్షన్ కూడా అద్భుతంగా ఉంది. మెడలో కుందన్ పెండెంట్ ఉన్న ముత్యాల చోకర్ నెక్లెస్, చేతులకు సాంప్రదాయ బంగారు గాజులు ధరించింది. వీటన్నింటికీ మించి, తన జుట్టును వెనక్కి చక్కగా లో-బన్‌లా ముడివేసి, దానికి అలంకరించిన తాజా పింక్ గులాబీ పువ్వులు ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. లైట్ మేకప్, న్యూడ్-పింక్ లిప్‌స్టిక్‌తో నభా వెలిగిపోయింది.

**2026లో రెండు భారీ పాన్ ఇండియా సినిమాలు:**

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో రామ్ పోతినేని సరసన నటించి టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నభా నటేష్, ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. ఆమె నటిస్తున్న రెండు భారీ సినిమాలు నాగబంధం, స్వయంభూ ఈ ఏడాది రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ రెండు సినిమాలు ఆమె కెరీర్‌ను మరో మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది.గ్లామర్ షోతో కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టే నభా నటేష్, ఇలా పద్ధతైన పట్టుచీర లాంటి సాంప్రదాయ లుక్‌లో కనిపించేసరికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఇన్స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది. అటు నటనలో, ఇటు ఫ్యాషన్‌లో ఎప్పటికప్పుడు తన వైవిధ్యాన్ని చూపిస్తున్న ఈ ఇస్మార్ట్ బ్యూటీ రాబోయే పాన్ ఇండియా సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.



ఆధునిక పవర్ డ్రెస్సింగ్ లుక్‌తో చిక్ ఇండోర్ పోర్ట్రెయిట్‌లో రుక్సార్ ధిల్లాన్ స్టన్స్

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI  ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI  ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH  531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com